# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 14

బుధవారం, నవంబర్ 08, 2023



## 'ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్' కోసం కష్టపడతా



ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ కోసం తాను మనస్ఫూర్తిగా శాయశక్తులా కష్టపడతానని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చెప్పారు. దేశం బాగుపడాలంటే నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి అండగా ఉంటానని ప్రకటించారు. కలిసి పోటీచేసే అవకాశమిచ్చిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీని ముఖ్యమంత్రిని చేస్తామన్న బీజేపీకి జనసేన నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాలతో పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నా.. ఒక్కటి కూడా అమలు కాలేదని విమర్శించారు.



# ఢిల్లీ వరకు లిక్కర్ లింకులు

## 30న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్ సర్కారును సాగనంపాలి

**బీజేపీ 'బీసీల ఆత్మ గౌరవ సభ'లో ప్రధాని మోదీ పిలుపు**

**గత తొమ్మిదేళ్లుగా బీసీ, ఎస్సీ, ఎస్టీల వ్యతిరేక పాలన**

**కాంగ్రెస్ అవినీతి, కుటుంబ పాలన మోడల్‌నే బీఆర్ఎస్..**

**అక్రమాలపై దర్యాప్తు చేపట్టగానే నాపై తిట్లు, విమర్శలు**

**ప్రజాధనాన్ని లూటీ చేసిన వారి నుంచి తిరిగి రాబడతాం**

**తప్పు చేసినవారిని వదిలిపెట్టేదే లేదు.. ఇది మోదీ గ్యారంటీ**

**అవినీతిపై విచారణ జరుగుతుంది**

**మీరు ఆశీర్వదిస్తే బీసీ సీఎం అవుతారు**

*2014లో ఇదే మైదానంలో జరిగిన నా సభకు టికెట్లు కొని మరీ ప్రజలు హాజరయ్యారు. మోదీ ప్రధాని అయ్యేందుకు ఎల్బీ స్టేడియం కీలకంగా మారింది. అప్పుడు మీ ఆశీర్వాదంతోనే ప్రధాని అయ్యాను. దేశాభివృద్ధికి గట్టి పునాది పడింది. ఈ సభకు వచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను చూస్తుంటే కుటుంబ సభ్యుల మధ్య ఉన్నట్టు అనిపిస్తోంది. తెలంగాణ ప్రజలు బీజేపీపై విశ్వాసంతో ఉన్నారు. మీ ఆశీర్వాదంతో త్వరలో తెలంగాణలోనూ బీజేపీ బీసీ వ్యక్తి సీఎం అవుతారు.*

**హైదరాబాద్:** తెలంగాణలో చోటుచేసుకున్న అవినీతిపై దర్యాప్తు సంస్థలు విచారణ జరిపి తీరుతాయి. ప్రజాధనాన్ని లూటీ చేసినవారి నుంచి దానిని తిరిగి రాబడతాం. ఢంకా బజాయించి మరీ చెప్తున్నా. ఇది మోదీ గ్యారంటీ. బీఆర్ఎస్ నేతల్లో అహంకారం చాలా పెరిగింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అహంకారి సీఎంకు ప్రజలు ఓట్లతో జవాబు చెప్పారు. దాంతో నాపై తిట్ల దండకం అందుకున్నారు. ఎన్నో విమర్శలు చేశారు. బీఆర్ఎస్ అవినీతి, అక్రమాల్లో ఢిల్లీ మద్యం కుంభకోణం కూడా ముడిపడి ఉంది. అవినీతి తారస్థాయికి చేరుకోవడంతో దర్యాప్తు సంస్థలు విచారణ ప్రారంభించాయి. వాటిపైనా బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు మొదలుపెట్టారు. తెలంగాణలో గత తొమ్మిదేళ్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీల వ్యతిరేక పాలన సాగిందని.. నవంబర్ 30న ఈ బీసీ వ్యతిరేక సర్కారును ఊడబెరికే సువర్ణ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధికారానికి రావడానికి పెద్దపెద్దహామీలు ఇచ్చిందని.. రైతులకు రూ.లక్ష రుణమాఫీ, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని చెప్పి పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మండిపడ్డారు. తెలంగాణలోని అన్నివర్గాలు మార్పు కోరుతున్నాయని.. అది నెరవేరుతుందన్న విశ్వాసం తమకు ఉందని చెప్పారు. మంగళవారం ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బీసీ ఆత్మ గౌరవ

- మిగతా 2వ పేజీలో



# మోదీకి ప్రైవేటీకరణ పిచ్చి

**సింగరేణిని ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర**

**రాహుల్ గాంధీకి ఎద్దు, ఎవుసం ఎరికేనా?**

**ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తరట**

**రైతుబంధు వద్దట, 3 గంటల కరెంటే చాలట**

**కాంగ్రెస్ పార్టీ గొడ్డలి పట్టుకొని రెడీగా ఉంది**

**ఆ పార్టీ గెలిస్తే దళారుల రాజ్యం**

**పెద్దపల్లి, మంథని, మందమర్రి సభల్లో కేసీఆర్**

**పెద్దపల్లి/మంచిర్యాల, నవంబరు 7:** ప్రధాని నరేంద్ర మోదీకి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే పిచ్చి పట్టుకుందని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఆరోపించారు. అందులో భాగంగానే తెలంగాణలోని సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. గతంలో వంద శాతం తెలంగాణ కంపెనీగా ఉన్న సింగరేణిలో ఇతరులెవరికీ వాటా ఉండేది కాదని, అప్పటి చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం వద్ద అప్పులు చేసి తీర్చలేని స్థితిలో 49 శాతం వాటా అప్పగించిందన్నారు. 2014లో రూ.419 కోట్లుగా ఉన్న సింగరేణి లాభాలను రూ.2,184 కోట్లకు చేర్చిన ఘనత బీఆర్ఎసది అని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో కార్మికులకు 18 శాతం లాభాల వాటా చెల్లిస్తే బీఆర్ఎస్ పాలనలో దానిని 32 శాతానికి పెంచామన్నారు. సింగరేణి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న 45 వేల మందికి తమ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. 19,400 మందికి డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా మందమర్రిలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన మాట్లాడారు. ఓటు వజ్రాయుధమని, ఐదేళ్ల రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి పార్టీ నుంచి ఒకరు నిలబడతారని, ఏ పార్టీ చరిత్ర ఎలాంటిది? నడవడిక ఏమిటి? అధికారం ఇస్తే ఏం చేస్తారు? గతంలో ఏ చేశారు?.. ఇలా అన్నీ ఆలోచన చేయాలని, ప్రజాస్వామ్య పరిణతిని ప్రదర్శించాలని సూచించారు. చిన్నాన్న చెప్పిండనో, బామ్మర్ది చెప్పిండనో ఓటు వేయవద్దని కోరారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ సాధన కోసం, ప్రజల బాగు కోసమని స్పష్టం చేశారు. 1956 వరకు స్వతంత్ర రాష్ట్రంగా ఉన్న తెలంగాణను ఆంధ్రాలో కలిపి అన్యాయం చేసిన చరిత్ర కాంగ్రెసదని ఆరోపించారు. ఇందుకోసం పట్టపగలు ఏడుగురు విద్యార్థులను కాల్చి చంపిందని ధ్వజమెత్తారు. "రాహుల్‌గాంధీకి ఎద్దు ఎరికేనా.. ఎవుసం ఎరికేనా.. ఆయన కూడా ధరణిని బంగాళాఖాతంలో ఏస్తామని అంటాండు.. కేసీఆర్ రైతుబంధు పెట్టి ప్రజలు కట్టిన ట్యాక్సుల సొమ్మును దుబారా చేస్తుండు అని ఒకాయన అంటడు, 24 గంటల కరెంట్ వద్దు.. 3 గంటల కరెంటే చాలని ఇంకొకాయన చెబుతడు... ఇక మళ్లీ దళారుల రాజ్యమే కావాల్నా, మళ్లీ మొదటికే రావాల్నా.. కాంగ్రెస్ పార్టీ భుజాన గొడ్డలి పెట్టుకుని రెడీగా ఉంది.. ఆగమాగం కావద్దు.. ఏ పార్టీ మంచిదో.. ఏ పార్టీ చెడ్డదో.. ఆలోచించి ఓటు వేయాలి" అని సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ప్రశాంతంగా ఉందని మత కలహాలు,

- మిగతా 2వ పేజీలో



# మ్యాక్స్ 'వెల్‌డన్'

**డబుల్ సెంచరీతో ఒంటిచేత్తో గెలిపించిన బ్యాటర్**

**అఫ్ఘానిస్తాన్‌పై మూడు వికెట్లతో నెగ్గి సెమీస్ ఆసీస్**

**ఆస్ట్రేలియా విజయలక్ష్యం 292...**

**ఒకదశలో ఆ జట్టు స్కోరు 91/7...**

...దాంతో ఐదుసార్లు విశ్వవిజేతకు అఫ్ఘానిస్తాన్ చేతిలో దారుణ పరాభవం ఇక లాంఛనమేనని అందరూ అనుకుంటున్న దశలో... కాలి కండరాల నొప్పితో కదల్లేకపోతున్నా... నిల్చున్న చోటు నుంచే తనకే సాధ్యమైన కొన్ని అసాధారణమైన షాట్‌లు ఆడుతూ... వన్డే క్రికెట్ చరిత్రలోనే మరపురాని ఇన్నింగ్స్ ఆడి గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఒంటిచేత్తో ఆస్ట్రేలియాను ప్రపంచకప్‌లో సెమీఫైనల్‌కు చేర్చాడు.

# ధరణి కంటే నాణ్యమైన వెబ్‌సైట్‌ను మేం తీసుకొస్తాం



**ఐదు గంటల కరెంటు చాలని నేనన్నట్లు నిరూపిస్తారా?**

**'24 గంటల విద్యుత్తు' నిజమైతే మేమెవరం పోటీ చేయం**

**ధరణి కంటే నాణ్యమైన వెబ్‌సైట్‌ను మేం తీసుకొస్తాం**

**కేసీఆర్.. మూడోసారి గెలిస్తే మనవడికీ పదవిస్తావా?**

**అలంపూర్, గద్వాల, మక్తల్ సభల్లో టీపీసీసీ చీఫ్ రేవంత్**

**మహబూబ్‌నగర్/గద్వాల, నవంబరు 7:** 'ఉచిత విద్యుత్తు ఇవ్వాలనే అంశాన్ని కనిపెట్టిందే కాంగ్రెస్. చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు వైఎస్సార్ పాదయాత్ర చేసిన సమయంలో పేలుతున్న ట్రాన్స్‌ఫార్మర్లు, కాలుతున్న మోటార్లతో రైతులు పడుతున్న అవస్థ గమనించారు. వారికి శాశ్వత ప్రయోజనం కల్పించేందుకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని నిర్ణయించి, 2004లో అధికారంలోకి వచ్చిన మరుక్షణం అమలు చేశారు. వ్యవసాయానికి 5 గంటల కరెంటిస్తే చాలని నేను అన్నట్లుగా సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. దాన్ని నిరూపిస్తారా?" అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అలంపూర్, గద్వాల, మక్తల్ నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు సంపత్‌కుమార్, సరిత, వాకిటి శ్రీహరిముదిరాజ్ తరపున

- మిగతా 2వ పేజీలో



# కొడుకుపై కోపంతో 82 ఏళ్ల తల్లి నామినేషన్


**జగిత్యాల:** ఆమె 82 ఏళ్ళ వృద్ధురాలు .. భర్త స్వాతంత్ర్య సమరయోధుడు.. కుమారుడు విదేశాలకు వెళ్లి వచ్చాడు.. కానీ తల్లికి చెందిన భూమిని ఆమెకు తెలియకుండానే అమ్మేసుకున్నాడు. దాంతో ఆమె అద్దె ఇంట్లో ఉంటూ అష్టకష్టాలు పడుతూ.. న్యాయం చేయా లని ఏకంగా సీఎం కేసీఆర్‌కు సైతం లేఖ రాసింది. కానీ ప్రయోజనం లేకపోయింది. దీంతో ఇప్పుడు ఎన్నికల నేపథ్యంలో పోటీ చేస్తే పదిమందికీ తెలిసి తన సమస్య పరిష్కారం అవుతుందని ఆ పెద్దావిడ భావించి నామినేషన్ వేశారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన మిగతా 2వ పేజీలో %బదివంగత స్వాతంత్ర్య సమరయోధుడు చీటి మురళీధర్ భార్య, 82ఏళ్ల చీటి శ్యామల మంగళవారం జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి తన గోడును వెళ్లబోసుకున్నారు. పెద్ద కుమారుడు శ్రీరామ్ విదేశాలకు వెళ్లి వచ్చి తమకు తెలియకుండానే తమ స్థలాన్ని అమ్ముకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిపై నిరసనగా.. తన సమస్య పరిష్కారం కావాలనే నామినేషన్ వేశానని ఆమె చెప్పుకొచ్చారు.

# రేవంత్ సీఎం అయితే రాష్ట్రాన్ని అమ్మేస్తాడు

**మేడిగడ్డ డిజైన్ ఆమోదించింది సీడబ్ల్యూసీ**

**మోదీకీ బాధ్యత ఉన్నట్లే**

**ఎన్డీఎస్ఏ నివేదిక బీజేపీ వంటకం: కేటీఆర్**



**హైదరాబాద్, నవంబరు 7:** ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్లిన దొంగ రేవంత్‌రెడ్డి అని బీఆర్ఆర్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. తాజా ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ టికెట్లు కూడా అమ్ముకున్నాడని ఆరోపించారు. అతనికి ముఖ్యమంత్రి పదవి కట్టబెడితే ఏకంగా తెలంగాణను అమ్ముకుంటాడని అన్నారు. మంగళవారం వివిధ జిల్లాలకు చెందిన కాంగ్రెస్ నేతలు బీఆర్ఎసలో చేరిన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ కాంగ్రెసలోకి వచ్చాకే ఆ పార్టీకి దుర్భర పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కోట్లు పెట్టి పీసీసీ అధ్యక్ష పదవిని కొనుక్కున్న రేవంత్‌కు అధికారమిస్తే రాష్ట్రంలోని భూములన్నింటినీ ప్లాట్లు వేసి అమ్ముకుంటాడన్నారు. ముఖ్యమంత్రి కావాలనుకుంటున్న రేవంత్ తెలివేంటో, కాంగ్రెస్ పార్టీ తీరేంటో ప్రజలు తెలుసుకోవాలని కోరారు. జాతీయ స్థాయిలో అందరికీ భిన్నంగా గొంతు వినిపిస్తున్న కేసీఆర్‌తో తమకు ఎప్పటికైనా ఇబ్బందేననే ఉద్దేశంతో.. కాంగ్రెస్, బీజేపీలు ఆయన గొంతు నొక్కేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెసలకు చేతగాని, చావలేని నాయకులు ఉన్నందువల్లే బయటి రాష్ట్రాల నుంచి ప్రచారానికి నాయకులను తెచ్చుకుంటున్నారని వ్యాఖ్యానించారు. రెండు పార్టీల ముఖ్య నేతలంతా గుంపులు గుంపులుగా వచ్చి రాష్ట్రం మీద పడుతుంటే బీఆర్ఎస్ తరఫున కేసీఆర్ సింహంలా సింగిల్‌గా ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సొంత రాష్ట్రంలో ఇచ్చిన హామీలు అమలు చేయని కర్ణాటక కాంగ్రెస్ నేతలు ఇక్కడకొచ్చి వాగ్దానాలు చేస్తే జనం నమ్మరన్నారు. కర్ణాటకలో ఐదు గంటలు కరెంటు మాత్రమే ఇస్తున్నామని డీకే శివకుమార్ చెబుతుంటే తెలంగాణ జనం నవ్వుకుంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మూడు గంటల కరెంటిస్తే చాలంటున్న రేవంత్‌ను జనం నమ్మే పరిస్థితిలో

- మిగతా 2వ పేజీలో





# ఏదో ఒక రోజు సీఎం అవుతా

**అధికారంలోకి రాగానే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం: కోమటిరెడ్డి**

**నల్లగొండ టౌన్, నవంబరు 7:** ఏదో ఒక రోజు తాను సీఎం అవుతానని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో క్లాక్ టవర్ సెంటర్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మహబూబ్‌నగర్ నుంచి బూర్గుల రామకృష్ణారావు, రంగారెడ్డి నుంచి మర్రి చెన్నారెడ్డి, ఖమ్మం నుంచి జలగం వెంగళరావు ముఖ్యమంత్రులు అయ్యారని, తాను కూడా ఎప్పుడో ఒకసారి నల్లగొండ నుంచి సీఎంను అవుతానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి కావాలన్న కోరిక లేకున్నా ఎప్పుడో ఓ సారి అయి తీరుతానన్నారు. డిసెంబరు 3న కేసీఆర్ రాజీనామా చేస్తారని, 9న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేస్తుందన్నారు. నల్లగొండలో తనను, మునుగోడులో రాజగోపాల్‌రెడ్డిని, నకిరేకల్‌లో వీరేశంను 70 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, నవంబర్ 08, 2023

# తెలంగాణ నుంచి వైఎస్ షర్మిలను బహిష్కరిస్తున్నాం

### మూకుమ్మడిగా రాజీనామాలు చేసిన వైఎస్సార్‌టీపీ నేతలు



**హైదరాబాద్:** తెలంగాణ అంశంతో వైఎస్సార్‌టీపీ పేరుతో రాజకీయ పార్టీని పెట్టి కార్యకర్తలను నమ్మించి మోసం చేసిన ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను తెలంగాణ నుంచి బహిష్కరిస్తున్నామని ఆ పార్టీ నేతలు ముక్త కంఠంతో పేర్కొన్నారు. అనంతరం షర్మిల గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. మంగళవా రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గట్టు రామచంద్రరావు నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఆయనతో పాటు సత్యవతి, సంజీవరావు, గణేశ్ నాయక్ తదితరులు ఆ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేశారు. దివంగత మహానేత వైఎస్సార్‌కు తెలంగాణలో ఉన్న మంచి పేరును ఆమె చెడగొట్టారని ఆరోపించారు. ఇన్ని రోజులు షర్మిలను సపోర్ట్ చేసినందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబుతున్నామన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ చెబుతామని తెలిపారు. సత్యవతి మాట్లాడుతూ..రాబోయే ఎన్నికల్లో షర్మిల ఎక్కడ పోటీ చేసినా ఓడగొడతామని హెచ్చ రించారు. తెలంగాణ సొమ్ము దోచుకోవడానికే ఆమె ఇక్కడకు వచ్చారని, ఇప్పుడు ఎన్నికల బరి నుంచి తప్పుకున్న ఆమెను భవిష్యత్తులో ఎక్కడ పోటీ చేసినా రాళ్లతో కొట్టి ఆంధ్రాకు పంపిస్తామని హెచ్చరించారు.

# తెలంగాణ ప్రజల కోసం త్యాగం చేశా.. మోసం కాదు

### నేతల రాజీనామాల నేపథ్యంలో వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల



**హైదరాబాద్:** తెలంగాణ ప్రజల కోసం త్యా గం చేశాం తప్ప.. ఇది మోసం కాదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల అ న్నారు. మోసం చేయడం వైఎస్సార్ బిడ్డ రక్తంలో లేదని, ఆ అవసరం కూడా లేదని స్పష్టంచే శారు. మంగళవారం పార్టీ నేతల మూకుమ్మడి రాజీనామాలపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆమె స్పందిస్తూ.. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం తమ పోరాటం ఆగదన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలను వాగ్దానాలతో మోసం చేస్తున్నారు కాబట్టే వైఎస్సార్ తెలంగాణ పార్టీ స్థాపించినట్లు చెప్పారు. కేసీఆర్ నియంత పా లనకు వ్యతిరేకంగా ఎన్నో నిరాహార దీక్షలు, ధర్నాలు చేశామని గుర్తుచేశారు. ‘ఇప్పుడు కేసీఆర్‌ని గద్దె దించే అవకాశమొచ్చింది. అది మనకు కాకుండా మరో పార్టీకి ఆ అవకాశముంది. అలాంటప్పుడు మనం ఆ పార్టీని బలోపేతం చేద్దామా? లేదా మనం పోటీకి దిగి ఓట్లు చీల్చి మళ్లీ కేసీఆర్‌ను గద్దెనెక్కిద్దామా? ఇన్నాళ్లు నాతో కలిసి నడిచిన అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు ఆలోచించాలి. రేపు ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వైఫల్యా లను ఎండగడుతూనే ఉంటా. రాజకీయాల్లో ఉన్నది పదవుల కోసం కాదు. ప్రజల పక్షాన నిలబడటం కోసమన్న విషయాన్ని గ్రహించి నాతో ఉన్నవాళ్లే నా వాళ్లు. తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోరేవారు. మళ్లీ చెప్తున్నా.. నేను నిలబడతా.. మిమ్మల్ని నిలబెడతా’ అని షర్మిల స్పష్టంచేశారు.

# బీజేపీకి మద్దతిచ్చి గెలిపిస్తే ఈటల సీఎం?

### బీసీ సంఘాలతో భేటీలో మోదీ హామీ ఇచ్చారంటున్న పార్టీ శ్రేణులు

### ఎల్బీ స్టేడియంలో సభ ముగిశాక 33 సంఘాలతో ప్రధాని సమావేశం

### సభలోనూ ఈటలను పిలిచి పక్కన కూర్చోబెట్టుకున్న మోదీ

**హైదరాబాద్:** బీజేపీ తరపున ముఖ్యమంత్రి అభ్యర్థిగా రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పేరు దాదాపు ఖరారైనట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. రాష్ట్రంలోని బీసీవర్గాలంతా కలసి బీజేపీని గెలిపిస్తే పరిపాలనా అనుభ వమున్న ఈటలను ముఖ్యమంత్రి చేస్తామని మోదీ పేర్కొన్నారని అంటున్నాయి. నిజానికి బీజేపీ ‘బీసీల ఆత్మ గౌరవసభ’ వేదికగా సీఎం అభ్యర్థిపై ప్రధాని స్పష్టత ఇస్తారన్న ప్రచారం జరిగింది. కానీ అలా జరగలేదు. కానీ సభ ముగిశాక 33 బీసీ, కుల సంఘాల ప్రతినిధులతో భేటీ సందర్భంగా ‘మెజారిటీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను, బీసీలను గెలిపించుకోండి. అందరికీ అందుబాటులో ఉండే ఈటల రాజేందరే మీ నాయకుడు’ అని ప్రధాని స్పష్టత ఇచ్చినట్టు తెలిసింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఇతర పార్టీ నేతలతో విడిగా భేటీ అయినప్పుడూ ఈ విషయాన్ని పేర్కొన్నట్టు సమాచారం.

**సభలో పిలిచి దగ్గర కూర్చోబెట్టుకుని..:** సభా వేదికపై మరోవైపు కూర్చున్న ఈటల రాజేందర్‌ను ప్రధాని మోదీ పిలిపించి పక్కన కూర్చోబెట్టుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తీరు, బీజేపీ అభ్యర్థుల ఖరారు, ఎన్నికల సన్నద్ధత తీరు, పార్టీ బీసీ నినాదానికి ప్రజల్లో వస్తున్న స్పందనపై మోదీ ఆరా తీసినట్టు సమాచారం. గజ్వేల్‌లో తన నామినేషన్ సందర్భంగా 20వేల మంది వరకు వచ్చారని, ప్రజల్లో మంచి స్పందన ఉందని ఈటల వివరించినట్టు తెలిసింది. అంతకుముందు సభాస్థలికి ఓపెన్ టాప్ జీప్‌లో వచ్చినప్పుడు వెనుక ఉన్న ఈటలను మోదీ ముందుకు పిలిపించుకుని తన పక్కన నిలబెట్టుకున్నారని పార్టీ నేతలు తెలిపారు.

# ఈటలను చూసి కేసీఆర్ పరార్

### గజ్వేల్, కామారెడ్డి.. రెండు చోట్లా ఆయన ఓటమి ఖాయం

### కుటుంబ పాలనను పాతరేయాలి: కిషన్‌రెడ్డి

**గజ్వేల్, నవంబరు 7:** ఈటల రాజేందర్ గజ్వేల్‌కు రాగానే కేసీఆర్ కామారెడ్డి పారిపోయారని.. గజ్వేల్, కామారెడ్డి.. రెండు చోట్లా కేసీఆర్ ఓటమి ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజాం నియంతృత్వ, కుటుంబ పాలనకు పాతరవేసే అవకాశం గజ్వేల్ ప్రజలకు వచ్చిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణను పాలిస్తున్న రజాకార్లపై బీజేపీ వదిలిన బాణం ఈటల అని తెలిపారు. మంగళవారం గజ్వేల్‌లో ఈటల నామినేషన్ వేసిన సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ నియోజకవర్గ ప్రజలను కేసీఆర్ ఏనాడైనా కలిశారా..? అని ప్రశ్నించారు. రూ.లక్షా 25వేల కోట్లు పెట్టి తన వ్యవసాయ క్షేత్రానికి నీటిని తీసుకువెళ్లారని ఆరోపించారు. పదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని, రైతు మాఫీ చేయని అసమర్థుడు కేసీఆర్ అని మండిపడ్డారు. తెలంగాణకు మొదటి బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బీజేపీకి ఓటు వేయాలని కిషన్‌రెడ్డి కోరారు. తెలంగాణలో రాక్షస పాలనను అంతం చేయడానికే గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్నానని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. తాను లోకల్ అని, కేసీఆర్ కంటే ముందే తాను గజ్వేల్‌కు వచ్చానని తెలిపారు. 1992 నుంచి ఇక్కడి ప్రజలతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని చెప్పారు. కేసీఆర్ అహంకారానికి, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు.



# ఢిల్లీ వరకు లిక్కర్ లింకులు

(మొదటి పేజీ తరువాయి)

సభ'లో ప్రధాని మోదీ మాట్లాడారు. తొలుత సమ్మక్క–సారలమ్మ, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని స్మరించుకున్నారు. ‘నా కుటుంబ సభ్యులారా..’అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించి తర్వాత హిందీలో కొనసాగించారు. ప్రధాని మోదీ ప్రసంగం సారాంశం ఆయన మాటల్లోనే.. “తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసమే జరిగింది. వీటి విషయంలో బీఆర్ఎస్ మోసం చేసింది. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులయ్యారు. కానీ వారి ఆకాంక్షలు నెరవేరలేదు. స్వరాష్ట్రంలో బీసీలను మోసం చేశారు. వారి ఆకాంక్షలను కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదు. తెలంగాణలో నిజమైన అభివృద్ధి కనిపించడం లేదు. ఇప్పుడు తెలంగాణలో మార్పు తుఫాను కనిపిస్తోంది. బీజేపీ సర్కారు ఏర్పడగానే బీసీల గౌరవం పెంచడానికి చర్యలు చేపడతాం. ప్రజల విశ్వాసాన్ని నిలబెడతాం.

**యువతకు విశ్వాస ఘాతుకం చేశారు:** తెలంగాణ ప్రభుత్వం యువత విషయంలో తీవ్రంగా విశ్వాస ఘాతుకానికి పాల్పడింది. టీఎస్‌పీఎస్సీ పరీక్షల కోసం తొమ్మిదేళ్లుగా కష్టపడుతున్న నిరుద్యోగ యువతను మభ్యపెట్టి మోసం చేసింది. పోటీ పరీక్షలకు సిద్ధమైన యువత జీవితాలను పేపర్ల లీకేజీతో దుర్భరం చేసింది. కనీసం నిరుద్యోగ భృతి హామీని అయినా అమలు చేయలేదు. అలాంటి బీఆర్ఎస్‌ను ఇంటికి పంపాలా.. వద్దా?

**బీఆర్ఎస్‌ది కాంగ్రెస్ మోడలే..:** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వేర్వేరు కాదు. కాంగ్రెస్‌వారసత్వ, కుటుంబ, అవినీతి మోడల్‌ను బీఆర్ఎస్ కొనసాగిస్తోంది. దేశ సంపదను లూటీ చేయడం, కొడుకు, కూతురు, బంధువులకు కట్టబెట్టడమే తప్ప ప్రజలు, వారి కుటుంబాల సంక్షేమం, మేలు ఈ పార్టీలకు పట్టదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఓ నాణేనికి బొమ్మా బొరుసు వంటివి. అవినీతి, కుటుంబ పాలన, బుజ్జగింపు రాజకీయాలు బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల లక్షణాలు. బీఆర్ఎస్ కాంగ్రెస్‌కు సీ టీమ్.. కాంగ్రెస్ బీఆర్ఎస్‌కు సీ టీమ్. రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటే.

**ఉచిత రేషన్ మరో ఐదేళ్లు పొడిగింపు:** “పేదరికాన్ని జయించిన వ్యక్తిగా నాకు పేదల కష్టాలు తెలుసు. కరోనా సమయంలో ఎవరూ ఆకలితో అలమటించకుండా ఉచిత రేషన్ పంపిణీ ప్రారంభించాం. నేటికీ 80 కోట్ల మందికి అందుతోంది. డిసెంబర్ నాటికి అది ముగియాల్సి ఉన్నా.. మరో ఐదేళ్లు ఉచిత రేషన్ పొడిగించాలని నిర్ణయించాం.”అని ప్రధాని ప్రకటించారు. ఈ నిర్ణయానికి మద్దతిస్తూ సభికులంతా తమ ఫోన్లలో టార్చ్‌లైట్‌ను ఆన్‌చేయాలని కోరారు. దీంతో సభికులు తమ ఫోన్లలో టార్చ్‌లైట్‌ను ఆన్ చేసి చూపారు.

**బీసీలకు మేలు చేసేది బీజేపీయే..:** ముందు నుంచీ బీసీల ఆకాంక్షలను పట్టించుకునేది బీజేపీ మాత్రమే. కేంద్ర కేబినెట్‌లో 27 మంది బీసీ మంత్రులు ఉన్నారు. ఓబీసీలకు ఎంపీలుగా ఎక్కువ అవకాశాలిచ్చింది బీజేపీయే. పార్లమెంట్‌లో దాదాపు 85 మందికిపైగా బీసీ ఎంపీలు ఉన్నారు. అబ్దుల్ కలామ్, రామ్‌నాథ్ కోవింద్, గిరిజన మహిళ ద్రౌపదీ ముర్ము వంటివారిని రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుంది. ఈ క్రమంలోనే ఓబీసీని అయిన నన్ను ప్రధానిని చేసింది. కేంద్రంలోని మా ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ యోజన కింద రూ.9 వేల కోట్లను రాష్ట్ర రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. వారిలో బీసీ రైతులే ఎక్కువగా ఉన్నారు. 2047 (వందేళ్ల స్వతంత్ర భారత్) నాటికి పూర్తిగా అభివృద్ధిచెందిన దేశంగా ఎదిగే దిశలో కృషిని ప్రారంభించాం. అందులో భాగంగా తెలంగాణ కూడా వేగంగా అభివృద్ధి చెందేందుకు.. యువత, ఇతర అన్ని వర్గాల వారికి మంచి అవకాశాలు లభించేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది..”అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# మోదీకి ప్రైవేటీకరణ పిచ్చి

(మొదటి పేజీ తరువాయి)

పంచాయితీలు లేవని గుర్తు చేశారు. మేనిఫెస్టోలో పెట్టని పథకాలనూ అమలు చేశామన్నారు. “ధరణిని తీసేస్తామని కాంగ్రెస్ నాయకులు పక్కాగా చెబుతున్నారు. ధరణి లేకుంటే రైతుబంధు, రైతుబీమా, వడ్ల పైసలు ఎట్లా పడతాయి? హైదరాబాద్‌లో డబ్బులు వేయంగానే రైతుల ఫోన్లు టింగ్.. టింగ్‌మని మోగుతున్నాయి. ఇది సాధ్యమైంది ధరణితోనే. అదే లేకుంటే ఎల్లయ్యది మల్లయ్యకు, మల్లయ్యది పుల్లయ్యకు రాసి జుట్లు ముడేసి కొట్లాటలు పెడతరు. రైతులు మళ్లీ తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరగాల్సి వస్తుంది. కాంగ్రెస్ వస్తే మళ్లీ దళారులు రాజ్యమేలుతారు. పైరవీలతోనే పనులవుతాయి. కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఇప్పుడైతే 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయి అదేరోజు మ్యుటేషన్ అవుతున్నది. ఈ వసతి పోతే మళ్లీ అరాచకమే”అని అన్నారు.



**దశలవారీగా పింఛన్ పెంపు**

బీఆర్ఎస్ మరో సారి అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్న ఆసరా పింఛన్‌ను దశలవారీగా రూ.5,016కు పెంచుతామని కేసీఆర్ హామీ ఇచ్చారు. పదేళ్ల పాలనలో 13లక్షల మందికి కల్యాణలక్ష్మి పథకం వర్తింపజేశామని తెలిపారు. ఒక్క సారి అధికారమిస్తే అన్నీ చేస్తామని చెబుతున్న కాంగ్రెస్.. ఆ పార్టీ అధికారంలో ఉన్న ఛత్తీసగఢ్, హిమచల్‌ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. దళితబంధు పథకం దేశంలోనే పాలికేక వంటిదని కేసీఆర్ అభివర్ణించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతీ దళిత కుటుంబానికి పథకం వర్తింపజేసేలా బీఆర్ఎస్ పని చేస్తుందన్నారు. 50 ఏళ్ల పాటు పాలించిన కాంగ్రెస్.. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుందే గానీ, వారికి చేసిన మేలేమీ లేదన్నారు. హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ బాస్ ఢిల్లీలో ఉండడని, ప్రజల్లోనే ఉంటాడని స్పష్టంచేశారు. మంథనిలో బీసీ బిడ్డ అయిన పుట్ట మధును గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు మంజూ రు చేస్తానని హామీఇచ్చారు. పెద్దపల్లిలో సర్వేలన్నీ మనోహర్‌రెడ్డికి అనుకూలంగా ఉన్నాయని, ఆయన్ను లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ధరణి కంటే నాణ్యమైన వెబ్‌సైట్‌ను మేం తీసుకొస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రచార సభల్లో మాట్లాడారు. “బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నట్లు నిరూపించగలదా? ఏ సబ్‌స్టేషన్‌కైనా వెళ్దాం. లాగ్‌బుక్‌లో చూపిస్తే నేను, మా అభ్యర్థులు నామినేషన్ వేయకుండానే వెనక్కి వెళ్లిపోతాం. నేను సవాల్ చేస్తున్నా.. ఎవరొస్తారో రండి” అని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులతో కోటి ఎకరాలకు నీరిస్తున్నామని కేసీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అలాగైతే 2014కు ముందు 18 లక్షలున్న పంపు సెట్లు ఇప్పుడు 25 లక్షలకు ఎలా పెరిగాయని నిలదీశారు. శివుడిపై ప్రమాణం చేసి కాళేశ్వరం కట్టి.. శివ లింగంతో పాటు, గుడినీ మింగినట్లు రూ.లక్ష కోట్లు కాజేశారని ఆరోపించారు. “రెండుసార్లు అ?ధికారమిస్తే రూ.లక్ష కోట్లు దోచుకున్నావ్. పదివేల ఎకరాలు కబ్జా చేశావ్. అక్రమ కేసులు పెట్టావ్. ఉద్యోగాలడిగితే లాఠీలతో కొట్టించావ్. ఇంట్లో నలుగురికి పదవులు ఇచ్చుకున్నావ్. మూడోసారి గెలిపిస్తే ప్రజలందరినీ కృష్ణాలో కలుపు తావా? నీ మనవడికి కూడా పదవిస్తావా?” అని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**ధరణి మాటున కేసీఆర్ కుటుంబమే అతిపెద్ద దళారీ:** కాంగ్రెస్ గెలిస్తే ధరణిని రద్దు చేస్తారని, రైతుబంధు అందదని, దళారీ వ్యవస్థ వస్తుందని కేసీఆర్ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని రేవంత్ తప్పుబట్టారు. ధరణిని ఏటీఎంలాగా వాడుకునే కేసీఆర్ కుటుంబమే అతి పెద్ద దళారీ అని ధ్వజమెత్తారు. “ధరణిని తెచ్చింది 2020లో. మరి 2018లో రైతు బంధు ఎలా వేశారు? ధరణి లేకుండానే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ చేశాం. వ్యవసాయ సబ్సిడీలు ఇచ్చాం. ధరణికి, రైతుబంధుకు సంబంధం లేదనే దానికి ఇదే నిదర్శనం” అని వివరించారు. ధరణి కంటే నాణ్యమైన వెబ్‌సైట్ తెస్తామని చెప్పారు. మేడిగడ్డ కుంగిపోయిందని, కేసీఆర్ పాపం పండిందని రేవంత్ అన్నారు. “ కాంగ్రెస్ ఏం చేసిందని అంటున్నారు.. జూరాల, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్, భీమాతో పాటు నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, శ్రీశైలం, పోచంపాడు, సింగూరు ఇలా అన్ని ప్రాజెక్టులు కట్టింది. పాలమూరు లిఫ్టును మొదలుపెట్టిందీ మేమే. ఇందిరమ్మ ఇళ్లు కట్టింది.. హైటెక్ సిటీ కట్టింది.. ఔటర్ రింగురోడ్డు, మెట్రో రైలు కట్టిందీ కాంగ్రెస్సే. ఈ ప్రభుత్వానికి సవాల్ చేసున్నా.. ఇందిరమ్మ ఇళ్లున్న ఊళ్లల్లో ఓట్లన్నీ కాంగ్రెసకు వేయమని అడుగుదాం. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లున్న ఊళ్లలో ఓట్లన్నీ బీఆర్ఎసకు వేయమని కోరదాం. దీనికి కేసీఆర్ సిద్ధమా?” అని రేవంత్ సవాలు విసిరారు. 3 వేల వైన్‌షాపులు, 1800 బార్ షాపులు, 62 వేల బెల్టు షాపులు ఏర్పాటు చేశారని, పన్నెండేళ్ల పిల్లగాడి చేతిలో బీరు సీసా ఉండే దుస్థితికి తెచ్చారని దుయ్యబట్టారు. “బోయ వాల్మీకులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేకపోయాం. అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇస్తా. బోయలను ఎస్టీలలో చేరుస్తాం. 11 శాతం జనాభా ఉన్న ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ ఒక్క సీటూ ఇవ్వలేదు. మేం 4 ఇచ్చాం. వారిని మళ్లీ బీసీ–ఎలోకి మారుస్తాం’ అని రేవంత్ హామీ ఇచ్చారు.

# రేవంత్ సీఎం అయితే రాష్ట్రాన్ని అమ్మేస్తాడు

(మొదటి పేజీ తరువాయి)

లేరన్నారు. వలసల జిల్లా పాలమూరు నుంచి ప్రాజెక్టులు నిర్మించి సాగునీటి వనరు లు పెంచిన కారణంగా వలసలు వెళ్లిన వారంతా తిరిగి వస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. 55 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ సాగునీరు, తాగునీరు ఎందుకు అం దించలేక పోయిందని కేటీఆర్ ప్రశ్నించారు.

**రెండు పుస్తకాల ఆవిష్కరణ:** పూర్వం కవులు శతకపద్యాలు రాసినట్టు, చిత్రగుప్తుడు మనుషుల పాపాల చిట్టా రాసినట్టు.. ఇప్పుడు కాంగ్రెస్ పాపాల గురించి శతకాలు, గ్రంథాలు రాయాల్సి వస్తోందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం రూపొందించిన తెలంగాణలో కాంగ్రెస్ పాపాల శతకం, స్కాంగ్రెస్ పుస్తకాలను తెలంగాణ భవన్‌లో ఆయన ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక అత్యధిక కాలం పాలించిన పార్టీ పాపాల చిట్టాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ముషీరాబాద్ బీఆర్ఎస్ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నేత ఎడ్ల హరిబాబుయాదవ్ తదితరులతో కేటీఆర్ చర్చ లు జరిపారు. ముఠా గోపాల్ గెలుపు కోసం అందరూ పనిచేయాలని, పార్టీ గెలిచాక సము చిత స్థానాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**అలంపూర్ అభ్యర్థి మార్పు గోషామహల్, నాంపల్లి అభ్యర్థుల ఖరారు:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం 9 మంది అభ్యర్థులకు బీ ఫామ్‌లు అందజేశారు. అలంపూర్ స్థానంలో అబ్రహంకు కాకుండా విజయుడుకు అవకాశం ఇచ్చారు. నాంపల్లి స్థానానికి ఆనంద్ కుమార్‌గౌడ్, గోషామహల్ కు నంద కిషోర్ వ్యాస్‌ను ఖరారు చేసి, బీ ఫామ్‌లు ఇచ్చారు. చాంద్రాయణగుట్టలో ఎం.సీతారాంరెడ్డికి, యాకుత్‌పురాలో సామ సుందర్‌రెడ్డికి, బహదూర్‌పురాలో ఇనాయత్ అలీబాక్రికి, మలక్‌పేట్‌లో తీగల అజిత్‌రెడ్డికి, కార్వాన్‌లో అయిందాల కృష్ణకు, చార్మినార్ లో సలావుద్దీన్‌ను బరిలోకి దింపాలని నిర్ణ యించి, బీఫామ్‌లను అందజేశారు. గోషామ హల్ టికెట్ ఆశించిన ఆశిషకుమార్‌ను బుజ్జగించిన కేటీఆర్.. పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని కోరారు.

# టికెట్లు అమ్ముకుంటున్న కాంగ్రెసోళ్లు.. రేపు రాష్ట్రాన్ని అమ్ముకోరా?: హరీశ్

**జోగిపేట, నవంబరు7:** ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్లను అమ్ముకుంటున్న కాంగ్రెసోళ్లు.. రేపు పొరపాటున అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమ్ముకోరని గ్యారెంటీ ఏంటని మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌ను రూ.100 కోట్లకు అమ్ముకున్నారని, వాళ్లలో వాళ్లే గొడవలు పడుతున్నారన్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో ఎమ్మెల్యే, అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన నియోజకవర్గ బీఆర్ఎస్ బూత్‌స్థాయి సమీక్షా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. డబ్బులకు టికెట్లు అమ్ముకోవడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెసలో కుర్చీల కొట్లాట ఎప్పటికీ ఒడవని ముచ్చట అని ఎద్దేవా చేశారు.



## పోచమ్మ ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణం

కూకట్ పల్లి : నవంబర్ 7(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ డివిజన్ లో ముస్కిపేట్ మూసాపేట్ లో గల, పోచమ్మ, ఎల్లమ్మ పురాతన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పునర్నిర్మాణం చేపట్టారు,ఈ సందర్భంగా భూమి పూజ కార్యక్రమం సభాపతి పవన్ కుమార్ శర్మ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ,ఈ ఆలయం అతి పురాతనమైనదని పూర్వము చుట్టు ప్రక్కల పంట పొలాలు ఉండేవనీ పూర్వికులు అమ్మవారి ఆలయాన్ని ప్రతిష్టించి ప్రతీ సంవత్సరం ఆషాడ మాసములో గ్రామ ప్రజలందరూ మహిళలు బోనాలు యువకులు తొట్టెల డప్పు వాయిధ్యాలతో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు జిల్లా జీత్ రావు, జిల్లా అనంతరావు, జిల్లా వెంకటేష్, జిల్లా ప్రభాకర్,జిల్లా బాబురావు, జిల్లా వినయ్ కుమార్, జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు మద్దతు తెలపండి, సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేయండి : డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు

సికింద్రాబాద్ నవంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ ను అభివృద్ధి పథంలో నడుపుతున్నామని, ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు సాధించి వివిధ కీలక ప్రాజెక్టులను కుడా చేపట్టామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా మంగళవారం తార్నాక డివిజను పరిధిలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి వివిధ కాలనీలు, బస్తీ ల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ప్రజలకు ఉపకరించే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆసరా పెన్షన్ల మొత్తాన్ని దశల వారీగా పెంచేలా, మేనిఫెస్టో లో చేసిన ప్రకటనతో ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో లో పొందుపరచిన వివిధ అంశాలకు ప్రజల నుంచి సానుకూలత లభిస్తోందని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపదుతున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. తమ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్తగా సితాఫలమండీ లో సికింద్రాబాద్ ప్రజలకు ఉపకరించే జూనియర్, డిగ్రీ కాలేజీ లను నెలకొల్పామని, తుకారాం గేట్ ఆర్యుబీ నిర్మించామని, సితాఫలమండీ, అడ్డగుట్ట, లాలాపేటలలో ఆసుపత్రుల నిర్మాణ చేపట్టామని తెలిపారు. తార్నాక ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులను తాము చేపట్టామని, తార్నాక లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, లాలాపేట లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం, లాలాపేట రోడ్డు విస్తరణ వంటి పనులు చేపట్టామని తెలిపారు. అభివృద్ధిని చూసి ఒటేయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, రాసురి సునీత లతో పాటు సీనియర్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, డైరి ఫార్మ్ కార్మిక సంఘం నేతలు పాల్గొన్నారు.

## మధుయాష్కికి 50వేల మెజారిటీ ఖాయం

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంట శ్రవణ్ కుమార్



ఎల్బీనగర్, వాయిస్ టుడే: రాబోయే ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ 50వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంట శ్రవణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ ను కలిసి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా గంట శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ఇరిగి రమేష్, నాయకులు భీముడి రామకృష్ణ, సాయిగౌడ్, ధనుష్ నేత, వంశీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గెలుపును ఆకాంక్షిస్తూ తన త్రి చక్ర వాహనాన్ని ప్రచార రథంగా మార్చిన దివ్యాంగుడు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 7): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గెలుపును ఆకాంక్షిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ఓ దివ్యాంగుడు "గిఫ్ట్ ఏ స్మైల్" కింద వచ్చిన త్రిచక్ర వాహనాన్ని ఎన్నికల ప్రచారరథంగా మరిచి వివేక్ అన్న గెలుపులో నేను సైతం అంటూ ఈరోజు ఉదయం ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది

### ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, నవంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): మెట్టుగూడ లో కాంగ్రెస్ సికింద్రాబాద్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ బీఆర్ఎస్ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ లోని దూద్ బావి, పిట్టల బస్తీ,చింత బావి ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ..సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కు ఓటమి తప్పదని అన్నారు. నియోజకవర్గం లో బస్తీలను అభివృద్ధి చేయని పద్మారావు గౌడ్ ను ప్రజలు ఇంటికి పంపిస్తారు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో సికింద్రాబాద్ నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధిని పద్మారావు గౌడ్ తానే చేశానని చెప్పుకుని పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. పదేండ్ల లో బీఆర్ ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సికింద్రాబాద్ లో అమలు చేయలేదని పేర్కొన్నారు. పేద ప్రజలకు న్యాయం చేయని పద్మారావు గౌడ్ ను ప్రజలు నిలదీయాలని కోరారు. తనను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.





## కుత్బుల్లాపూర్ జనసేన నాయకులతో బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ భేటీ



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 7) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు నందగిరి సతీష్ ని జగద్గిరిగుట్ట లోని ఆయన నివాసంలో కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా భేటీ అయి, బీజేపీ - జనసేన పొత్తులో భాగంగా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్ లో బీజేపీ గెలుపుకి సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు

## అభివృద్ధిలో యువకులు పాలు పంచుకోవాలి : ఎమ్మెల్యే కే. పీ. వివేకానంద



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 7) : ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద సుభాష్ నగర్ కు చెందిన సాయిబాబా యాదవ్ మరి కొంత మంది యువకులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో గత తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయాన్ని అందుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నదీమ్ రాయ్, కే. పీ. వీరేందర్ గౌడ్, భాస్కర్ ముదిరాజ్, బిపిన్ సక్సేనా, సాయి, జి.యాదగిరి, నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం బీఎస్పీ అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి నామినేషన్ దాఖలు

### దారిపొడువున కొత్త మనోహర్ రెడ్డికి మంగళ హారతులు

ఎల్బీనగర్, వాయిస్ టుడే: మహేశ్వరం నియోజకవర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి మంగళవారం కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి నామినేషన్ దాఖలు చేయడానికి మహేశ్వరం మండలానికి తరలివెళ్లారు. నామినేషన్ సందర్భంగా కవులు, కళాకారులు నృత్యాలు చేస్తూ, జానపద కళాకారులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. నామినేషన్ సందర్భంగా దారిపొడిన బీఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కొత్త మనోహర్ రెడ్డికి మంగళ హారతులు పట్టి జేజేలు పలికారు. ఈ సందర్భంగా కొత్త మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బడుగు, బలహీనవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## సైక్లింగ్ యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 7) : ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ (హెచ్ సీ జీ) ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు నిర్వహించనున్న సైకిల్ పోటీల పోస్టర్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ సైక్లింగ్ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు, కావున అందరూ సైకిల్ ద్వారా ఫిట్ గా ఉండాలన్నారు. అనంతరం హైదరాబాద్ సైకిల్ గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ 2017 సంవత్సరం నుంచి ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహాయ సహకారాలతో వరుసగా గత రెండేళ్లుగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైక్లింగ్ యాత్ర 13 మందితో దిగ్విజయంగా పూర్తి చేశామని ఈసారి కూడా నవంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే మూడవసారి యాత్రను విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. తమ గ్రూపుకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్ సి జి సైకిల్ రైడర్లు : రేఖ సోలంకి, వెన్నెల బానోత్, డాక్టర్ నాగరాజు, సంతోష్, సోమశేఖర్, ప్రదీప్ బీరం, భావేష్ థాయల్, మోహిత్ అగర్వాల్, ప్రవీణ్ గోయల్, సురేష్ బాబు వట్టికుట్టి, రాహుల్ కసన, కావిష్ నక్కన, రవీందర్ రెడ్డి.

సపోర్టింగ్ స్టాఫ్ : హెచ్ సీ జీ ఫౌండర్ రవీందర్, బావేష్ జైస్వాల్



## మధుయాష్కి గౌడ్ కి లక్ష మెజారిటీ ఖాయం: వజీర్ ప్రకాష్ గౌడ్



ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ లక్ష ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందడం తథ్యమని కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్ లో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వజీర్ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ విద్యావేత్త, ఉద్యమకారుడు మధుయాష్కి గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, నాయకులు గజ్జె నరహరిగౌడ్, నవీన్ గౌడ్, వాసు గుప్త, గోపి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు

జూబ్లీహిల్స్ నవంబర్ 07(వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ సంతోష్ గిరిలోని కాంగ్రెస్ సీనియర్ లీడర్ భవాని శంకర్ ఆధ్వర్యంలో సుమారు 200 మందితో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అజారుద్దీన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వర్లు షేర అల్లం విగ్నేష్. అహ్మద్ నాగేష్ రాజేష్ యాదవ్ రాజు శివ నదీమ్ శోభన్ షహజాది బేగం శోభ రాములమ్మ ఇతరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 8 నవంబరు, 2023

# నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి బిఆర్ఎస్ కట్టుబడి ఉంది

## సంక్షేమ భవనానికి గాజులరామారంలో స్థలం కేటాయింపు : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 7) : ఈ రోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నాయి బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారి ఆత్మ గౌరవాన్ని పెంపొందించిన బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానంద కి కృతజ్ఞతగా మద్దతు తెలుపుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే నాయి బ్రాహ్మణ సంక్షేమ భవనానికి నియోజకవర్గంలో స్థలం కేటాయించడం జరిగిందని. నాయి బ్రాహ్మణుల అభివృద్ధికై 250 యూనిట్ల ఉచిత విద్యుత్, పన్ను మినహాయింపు చేసిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ యేనన్నారు. అంతేకాక బీసీ బందు ద్వారా నియోజకవర్గంలోని 150 మందికి బీసీ బంధు ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారిని ప్రోత్సహించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వమే దేనన్నారు. నాయి బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసే బిఆర్ఎస్ పార్టీని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీ లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు రేనయ్య నాయి, చైర్మన్ ఎస్. రవి బాబు నాయి, ప్రధాన కార్యదర్శి పరమేష్ నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు సురేష్ నాయి, మాజీ అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు, కోశాధికారి మహేందర్ నాయి, రవీందర్ నాయి, మైలారం యాదగిరి, వాసు, బిఎస్ఆర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకర నే మాదిగ జాతికి భవిష్యత్తు - మందకృష్ణ మాదిగ

సికింద్రాబాద్, నవంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): నవంబర్ 11న పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతంకై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 57 లో సదస్సు నిర్వహించారు. ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ అధ్యక్షతన మాదిగ మరియు ఉప కులాల విద్యార్థులు, స్కాలర్స్, ప్రొఫెసర్ల సన్నాహక సదస్సు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ..

ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణతోనే మాదిగ మరియు ఉప కులాల విద్యార్థులకు భవిష్యత్తు అని వర్గీకరణ సాధన కొరకు అంతిమయుద్ధంగా మాదిగల విశ్వరూప మహాసభ కు పిలుపునిచ్చామని లక్షలాదిమంది మాదిగ ఉపకులాల విద్యార్థులు ఈ సభకు తరలిరావాలని అన్నారు. చదువుకుంటున్న, ఉన్నత విద్యావంతులుగా, మేధావులుగా, ఉద్యోగస్తులుగా విశ్వరూప మహాసభ విజయవంతంలో కీలకపాత్ర పోషించాలని కోరారు. మాదిగ జాతి ఆకాంక్షను,ఆవేదనను యావత్తు ప్రపంచానికి తెలియజేసే విధంగా విశ్వరూప మహాసభను నిర్వహించబోతున్నామని ఈ సభకు ముఖ్యఅతిథిగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని ఆహ్వానించినట్లు చెప్పారు.

అనేక ఉద్యమాలకు కేంద్రమైన ఉస్మానియా యూనివర్సిటీ గడ్డ నుండి మాదిగ మరియు ఉప కులాల విద్యార్థులు విశ్వరూపానికి పెద్ద ఎత్తున కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు యూనివర్సిటీల ప్రొఫెసర్లు, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ అధికార పార్టీకి షాక్ ఇవ్వనున్న కార్మికులు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 7) : తాము పనిచేస్తున్న పరిశ్రమలో తమ సమస్యలు పరిష్కరించకుండా పరిశ్రమను మూసివేయడంపై జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మాక్స్ ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యారు, దీనికి నిరసనగా 1350 మంది ఉద్యోగులు ఉన్న పరిశ్రమలు సుమారు 200 మంది రానున్న ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేయడానికి ముందుకు వస్తున్నారు.

ఈ మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ ఆర్ వో కార్యాలయంలో నామినేషన్ దరఖాస్తులను పొందేందుకు సుమారు 50 మంది ఉద్యోగులు ఒక్కసారిగా చేరుకున్నారు ఆర్ఓ కార్యాలయం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండడం వల్ల పోలీసులు వారిని అడ్డుకొని ఐదు ఐదు మంది చొప్పున విడతల వారీగా లోపలికి పంపించారు. ఈ రకంగా మొత్తం 36 మంది మంగళవారం నామినేషన్ దరఖాస్తు పత్రాలను పొందారు మొత్తం 200 మంది వరకు నామినేషన్లు దాఖలు చేస్తామని వారు తెలిపారు. గత 18 మాసాలుగా తమకు పరిశ్రమ యాజమాన్యం జీతాలు చెల్లించకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా పరిశ్రమ మూసివేయడం పై లేబర్ కమిషనర్, కార్మిక శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులను ఆశ్రయించామని అయినా ఫలితం లేకపోవడంతో ఈ రకంగా వారి నిరసనను వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.



# పేదలను మోసం చేసిన కేసీఆర్ సర్కారు

- కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలి
- గుంటి జంగయ్యనగర్ లో జరిగిన సభలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ ధ్వజం



వనస్థలిపురం, వాయిస్ టుడే: తాము అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని కేసీఆర్ ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత వాటిని విస్మరించారని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కిగౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్య కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టిగుండ్ల ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు మధుయాష్కిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలనీ స్థాపకులు దివంగత గుంటి జంగయ్య విగ్రహానికి మధుయాష్కి గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను అధికార పార్టీ నేతలు కాజేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తామని కేసీఆర్ చెప్పి ఆ వాగ్దానాలను విస్మరించారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని తామే చేశామని ముఖ్యమంత్రి కేసీఆర్, ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తామని హామీనిచ్చారు. వృద్ధులకు రూ.4వేల పింఛన్లు, ఉపాధి లేని మహిళలకు రూ.2500, ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అంతకుముందు టీడీపీ నేతలు సుజాత రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖరరెడ్డి, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహయాదవ్, నాయకులు మకుటం సదాశివుడు, గోపాల్ ముదిరాజ్, అనసూయ, సుజాత, వసుధ, కావేరి, డి.శ్రీనివాస్, బత్తుల మల్లేష్ గౌడ్, శ్రీకాంత్, సాయి భరత్, నారాయణ, వెంకటయ్య, అధిక సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇఫ్లూ లో విద్యార్థుల నిరాహార దీక్ష

## వేధింపులకు గురైన విద్యార్థినికి న్యాయం చేయాలనీ డిమాండ్



సికింద్రాబాద్, నవంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ లో స్టూడెంట్లు మళ్లీ రోడ్డెక్కారు. గత నెలలో లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ స్టూడెంట్లు యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద ఆందోళనకు దిగారు. అధికారులకు వ్యతిరేకం గా నినాదాలు చేస్తూ ఆమరణ దీక్ష కు దిగారు. ఈ సందర్భంగా స్టూడెంట్లు మాట్లాడుతూ.. గతనెల 18న క్యాంపస్లో జాగింగ్కు వెళ్లిన విద్యార్థినిపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడికి పాల్పడ్డారని, దీనిపై ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంత వరకు నిందితులను గుర్తించలేదన్నారు. దీనిపై అధి కారులు సైతం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.

విద్యార్థినికి న్యాయం చేయాలని ఆందోళన చేసిన 11 మంది స్టూడెంట్లపై పోలీసులు కేసులు నమోదు చేశా రన్నారు. న్యాయం కోసం ఆందోళన చేసిన వారిపై కేసులు పెట్టిన పోలీసులు.. ఘటనకు కారణమైన నిందితులను గుర్తించడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ క్లియర్గా లేదంటూ పోలీసులు దాట వేస్తున్నారని ఆరోపించారు.

ఈ ఘటనపై వర్సిటీ అధికారులు నామమాత్రంగా ఎం క్వాయిరీ కమిటీ వేశరని ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదన్నారు. కమిటీ చైర్ పర్సన్ ను తొల గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కేసులో బాధ్యులైన వారిని గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఇఫ్లూ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనపై ఎంక్వయిరీ కోసం ప్రత్యేక కమిటీని నియమించామన్నా రు. ఈ కమిటీని స్టూడెంట్లు తప్పుబట్టడం సరికాద న్నారు. పోలీసుల దర్యాప్తు పూర్తయ్యే వరకు స్టూడెంట్లు సంయమనం పాటించాలని అధికారులు కోరారు.

# రెండు పర్యాయాలు చెవిలో పువ్వులు పెట్టారు...

## పాలించావు ఇక సాలు దొర సెలవు దొర

కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్



కూకట్ పల్లి బీ నవంబర్ 7(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ శ్రీశ్రీ నగర్ స్ఫటిక లింగేశ్వర స్వామి, సహిత కనకదుర్గా దేవి ఆలయం లో పూజలు జరిపి రాజీవ్ గాంధీ కాలనీ, వినాయక నగర్, సాయినగర్, కళ్యాణి నగర్, చెరబండరాజు కాలనీ, దాసరి బస్తీ, కుమ్మరి బస్తీ కాలనీ లలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలనీ ప్రజలకు రెండు పడకల ఇండ్లు ఎక్కడ ? ఎవరికి ఇచ్చావు ? ఎంతమందికి ఇచ్చావో చెప్పుగలరా అని పేద ప్రజలు అడుగుతున్నారు. అలాగే పెన్షన్ రాక ఎంతో మంది అల్లాడి పోతున్నారని, పేదలకు పెద్దకొడువన్నావు కదా కేసీఆర్ పెద్ద దొంగ అని స్థానిక ప్రజలు అంటున్నారు. అలాగే కేసీఆర్ 80 వేల పిట్టల దొర పుస్తకాలు చదివి పిట్ట కథలు చెప్పుతూ ప్రజల చెవిలో పువ్వులు పెట్టి ఓట్లు వేసుకుని గెలిచావని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి మోస పోమంటూ ఓటు కాంగ్రెస్ కే వేస్తామని అంటూ ఇందిరా గాంధీ పాలన కావాలంటూ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మధు, యూత్ ప్రెసిడెంట్ భరత్ మహిళా అధ్యక్షురాలు రేణుక, రాంరెడ్డి నాయకులు పుష్పారెడ్డి, అనిల్ కుమార్, మహేందర్ కార్యకర్తలు, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్



కంటోన్మెంట్, నవంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలకు సమన్వయం జరగడంలేదని, ఏఐసిసి నేషనల్ మీడియా అధికార ప్రతినిధి శమ మహమ్మద్ అన్నారు. మంగళవారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి గద్దర్ వెన్నెలతో కలిసి, ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 25 వేల కోట్ల రూపాయలు బిసిల అభివృద్ధి కోసం బడ్జెట్ పెట్టి, ఆ నిధులను పక్కదారి పట్టించారని రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం వస్తే 6గ్యారెంటీలను అమలు చేస్తామని ఆమె చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గద్దర్ వెన్నెల మాట్లాడుతూ... తెలంగాణలో బీసీలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పి, బీసీలను మోసం చేయడమే కాక, అనేక సంక్షేమ పథకాలతో ప్రజలను మభ్యపెట్టి, ఒక్క పథకని కూడా, సరిగ్గా అమలు చేయడం లేదని ఆమె అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని, తను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలందరికీ సేవ చేసుకుంటానాని వెన్నెల తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నగేష్, అమరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, శ్యామ్సన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల మద్దతు మర్రి రాజశేఖర్ రెడ్డి కే



కంటోన్మెంట్, నవంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పార్టీ కోసం పనిచేయాలని, బిఆర్ఎస్ పార్టీ నేత కల్వకుంట్ల కన్నారావు తెలిపారు. నాయి బ్రాహ్మణుల ముఖ్య నాయకుల సమావేశానికి, మల్కాజ్ గిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అల్వాల్, వెంకటాపురం డివిజన్ లకు చెందిన నాయి బ్రాహ్మణులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. నాయి బ్రాహ్మణులకు భవన నిర్మాణానికి నిర్మాణానికి తన వంతు సహకారాలు అందిస్తానని తెలిపారు. నాయి బ్రాహ్మణుల దుకాణాలకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు.. మహిళలకు మేనిఫెస్టోలో నూతన పథకాన్ని తీసుకువచ్చి మహిళలకు గౌరవాన్ని పెంచారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయి బ్రాహ్మణుల తమ మద్దతు బారాసకే ఉంటుందని అన్నారు.. తెలంగాణ సర్కార్ అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, వచ్చే ఎన్నికలలో మల్కాజ్ గిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామని నాయి బ్రాహ్మణులు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలిసి నడుద్దాం.. కాంగ్రెస్ ని గెలిపిద్దాం

- అందరం కలిసి నడిస్తే పటాన్ చెరులో ప్రభంజనమే
- కాట శ్రీనన్న సలహాలతో ముందడుగు వేస్తా
- కాంగ్రెస్ శ్రేణుల ఆశీస్సులతో బరిలో నిలబడతా...
- ఇది అహంకారానికి ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరు..
- కాంగ్రెస్ పార్టీ గుర్తించి టిక్కెట్ ఇచ్చింది..
- సోనియా గాంధీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..
- ఒక్కసారి ఆశీర్వదించండి..
- ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తా: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్
- నీలం కు అపూర్వ స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు..



వాయిస్ టుడే న్యూస్, పటాన్ చెరు : ఈ ఎన్నికలు అహంకారానికి, ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరులో అందరం కలిసి నడుస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు.

తనకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు మంగళవారం గణేష్ గడ్డలోని సిద్ధి గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికై ఢిల్లీ నుంచి పటాన్ చెరు కు చేరుకున్న నీలం మధు ముదిరాజ్ కి కాంగ్రెస్ శ్రేణులు ఆయన అభిమానుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది.

శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా భారీ వాహన ర్యాలీతో ముత్తంగి కి చేరుకున్న నీలం మధుకు నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ కార్ లో ప్రజలకు అభివాదం చేస్తూ భారీ ర్యాలీగా రుద్రారం లోని గణేష్ గడ్డ దేవాలయానికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పటాన్చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేయడంతో గణేష్ గడ్డలోని సిద్ధి గణపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలకు పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రచార రథలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి తనకు వస్తున్న ఆదరణ, క్షేత్ర స్థాయిలో సర్వే రిపోర్ట్ లను చూసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను గుర్తించి పటాన్చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారని తెలిపారు. 60 లక్షల మంది ప్రజలున్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరిస్తే రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలంతా తన పక్షాన నిలబడి పోరాటం చేశారన్నారు. వారందరి పోరాటం ఫలితంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకొని నన్ను కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. మన జాతిని ఆదరించి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ను కేటాయించి గుర్తించినందుకు యావత్ తెలంగాణ ముదిరాజ్ సామాజిక వర్గం తో పాటు సబండవర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని ఆదరించాలని కోరారు. మన ఆదరించిన సోనియా గాంధీ నమ్మకండి నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సలహాలతో ఎన్నికల సంగ్రామంలో ముందుకు వెళ్తానని తెలిపారు. పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచార సారధిగా కాటా శ్రీనివాస్ గౌడ్ వ్యవహరిస్తారని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పని చేయాలని ఎన్ఎంఆర్ యువసేన సభ్యులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలను నాయకులను కలిసి అందరి సలహాలు సూచనలతో ముందుకు వెళ్తానని వెల్లడించారు.

పటాన్ చెరు ఎమ్మెల్యే గా ఒక్కసారి ప్రజలు నమ్మి ఆశీర్వదించి అవకాశం ఇస్తే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. గుడ్ మార్నింగ్ పటాన్ చెరు కార్యక్రమం ప్రజల్ని కలుస్తూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## రైతన్నలకీ, నిరుద్యోగులకీ అండగా కాంగ్రెస్

**గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో తోటకూర వజ్రేష్ యాదవ్ సతీమణి బోడుప్పల్ మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి**



బోడుప్పల్, నవంబర్ 07 (వాయిస్ టుడే) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి, ఆధ్వర్యంలో 17వ వార్డులో ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, సతీమణి బోడుప్పల్ మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి పాల్గొన్నారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో కెసిఆర్ చెప్పిన ఒక్క హామీ కూడా నేరవేర్చలేదని, భూటకాల మాటలు చెప్పి ప్రజలని మబ్బే పెట్టారు అని, కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటే 100 శతం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని జోరుగా నాయకుల ప్రచారం**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ డివిజన్, ఇంద్రా నగర్, గాంధీ నగర్ వినాయక నగర్ కాలనీ లో ఉప్పల్ ఎమ్మెల్యే మందముల పరమేశ్వర్ రెడ్డిని గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉప్పల్ డివిజన్ లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం జోరుగా సాగుతుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన డిక్లరేషన్ల గురించి వివరిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఆదేశాల అనుసారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం ఉప్పల్ డివిజన్ లోని ఇంద్రా నగర్, గాంధీ నగర్,వినాయక నగర్ కాలనీ లో చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 6 గ్యారంటీలు ప్రజలకు తెల్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొరంపేట కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,ఈగ అంజయ్య ,డివిజన్ తుమ్మల దేవి రెడ్డి, బుసం రఘునాథ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, గొరిగే మహేష్,మహంకాళి రాజు, వర్కాల మధన్ గౌడ్,గండు భాస్కర్ రెడ్డి, వెంకటేష్ సేటు,ఖాజా మౌలానా ,గజ్జల వెంకట్ రెడ్డి,జాల వెంకటేష్, అలుగుళ అనీల్ కుమార్, కోమటి రెడ్డి కృష్ణ రెడ్డి,జనగాం రామకృష్ణ, గొరిగే జంగీర్ ,చిట్టేపు రామ్ రెడ్డి అల్వాల భాస్కర్,నాగారం వెంకటేశ్, ఈగ బాబు సెట్, బాకారాం అరుణ్ కుమార్,తొకట రాజు,ఈగ రాజేష్, అన్వర్ పాషా,ఈగ చేక్రిధర్,మధు సుదన్ రెడ్డి,కట్ట రాజేందర్, అఫ్జల్,గణేష్,ఏలూరి నర్సింహ రెడ్డి అలీమ్, సుబ్బా రెడ్డి,పంగా రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తోటకూర వజ్రేష్ యాదవ్ ను బారి మెజార్టీతో గెలిపిస్తాం

- కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ
- పీర్జాదిగూడలో జోరుగా కొనసాగుతున్న ఇంటింటి ప్రచారం
- తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



పిర్జాదిగూడ, నవంబర్ 07 (వాయిస్ టుడే) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతుంది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2,17,24 డివిజన్లలో డివిజన్ ఇన్చార్జిలు శ్రీలత బద్రు నాయక్, నాదం గౌడ్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచారం జరిగింది.

ఈ ప్రచారంలో ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు ఉచిత గ్యారెంటీ హామీలను ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, వివిధ పార్టీల నుంచి నాయకులు యువకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని,మేడ్చల్ ప్రజల ఆశీర్వాదం వజ్రేష్ యాదవ్ కు మెండుగా ఉందని అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని తుంగతుర్తి రవి అన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మేడ్చల్ లీగల్ సెల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వన్నాల శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యక్షులు ఎండి మాజార్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగరాజు, బద్రె నాగరాజు, ఉప్పరి ఉదయ్,అమీర్ ఖాన్, మణిరాజ్,సాయి,విజయ్ గౌడ్, ప్రవీణ్, సందీప్ రెడ్డి,సాయి, చర్ల రవి వర్మ, కవిడ కుమార్,రంజిత్ రెడ్డి, సురేందర్, జంగాచారి లావణ్య ,జ్యోతి, భార్గవి, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధంతో సీఐ మృతి

వాయిస్ టుడే/ మహబూబ్ నగర్: వివాహేతర సంబంధం నేపథ్యంలో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీఐ ఇఫ్తేకార్ అహ్మమద్ (45) మంగళవారం మృతి చెందినట్లు జిల్లా పోలీస్ అధికారులకు సమాచారం అందింది. జిల్లా కేంద్రంలోని సీసీఎస్ లో సీఐగా పనిచేస్తున్న ఇఫ్తేకార్ అహ్మమద్ జిల్లా కేంద్రంలోని ఒక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ తో గత కొంతకాలంగా వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నట్లు, మరో పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ భర్తకు తెలియడంతో కుటుంబంలో కలతలు మొదలయ్యాయి.

ఈ క్రమంలో ఆ మహిళా కానిస్టేబుల్ జరిగిన విషయాన్ని తన సోదరునికి తెలియజేయడంతో అతను తన సోదరి ఇంటికి వచ్చి మాట్లాడుదామని, అతడిని పిలిపించండి అని విజ్ఞప్తి చేశాడు. దీంతో ఆ మహిళా కానిస్టేబుల్ ఫోన్ చేయడంతో ఆ సీఐ ఒంటరిగా వారి ఇంటికి వచ్చాడు. అప్పటికే ఆగ్రహంగా ఉన్న ఆ మహిళా కానిస్టేబుల్ భర్త అతడి పై దాడి చేయడంతో పాటు మర్మాంగాన్ని కోయడంతో పాటు,తలపై కూడా బలంగా మోదారు. తీవ్ర గాయాలపాలైన సీఐ ని బట్టలు ఊడదీసి విచక్షణ రహితంగా కొట్టి అతడి కారులోనే కొంత దూరం తీసుకువచ్చి పడవేసి వెళ్లారు.

ఈ విషయాన్ని గుర్తించిన కొందరు సీఐని హుటాహుటిన ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించిన విషయం పాఠకులకు విదితమే. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించారు. బ్రెయిన్ డెడ్ కావడం, తీవ్రంగా గాయపడిన ఇఫ్తార్ అహ్మద్ ను బతికించేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని తెలిసింది. మంగళవారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో మరణించినట్లు అధికారులకు సమాచారం అందింది .ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో.. తప్పిపోయిన మహిళ

**కేసు నమోదు చేసిన మేడిపల్లి (సిఐ) పి. సైదులు**



మేడిపల్లి, నవంబర్ 07 (వాయిస్ టుడే) : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తప్పిపోయిన మహిళ గురించి పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం వరికుప్పల మహేష్, తండ్రి వెంకటేష్, వయస్సు 26 సంవత్సరాలు, వృత్తి లేబర్, కులం వడ్డెర బీసీ, వారి నివాసం రోడ్ నెంబర్ 11 సత్యనారాయణ కాలనీ, వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర మేడిపల్లి, మేడ్చల్ జిల్లా, మహేష్ గత ఐదు నెలల క్రితం రష్మిక అనే అమ్మాయిని ఆమె సొంతూరు ఒరిస్సా వృత్తి గృహిణి ప్రేమ వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం ఆమె మూడు నెలల గర్భవతి తన భార్య పెళ్లయినప్పటి నుండి తన నివాసంలోనే ఉంటుందని ఈనెల 03/11/2023 నాడు ఉదయం 9:30 గంటల సమయంలో నా భార్య మా చిన్న అక్క వాళ్ళ ఇంటికి వెళ్లి వస్తా అని చెప్పి బయటకు వెళ్ళింది. తిరిగి ఈరోజు వరకు ఇంటికి రాలేదు నా భార్య గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో అందరినీ అడిగాను అయినా నా భార్య ఆచూకీ తెలియలేదు కావున ఇట్టి విషయంలో నాకు సహాయం చేయగలరని నా భార్య ఆచూకీ కనిపెట్టగలరని, ఎత్తు 5 ఫీట్లు, కలర్ తెలుపు, భాష హిందీ, ఒడియా, దుస్తులు నీలం కలర్ టాప్, బ్లాక్ కలర్ చున్ని, అని మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మేడిపల్లి సీఐ పి. సైదులు కేసు నమోదు చేసి, ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలియజేశారు.

## ఆరు పథకాల నినాదంతో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం

**శ్రీలత బద్రు నాయక్, పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు**



పిర్జాదిగూడ, నవంబర్ 07 (వాయిస్ టుడే) : ఈరోజు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేస్ యాదవ్, గెలుపుకై ఫిర్జాధీగూడా మున్సిపల్ కార్పొరేషన్ లోని 2వ వార్డులో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ రెండో వార్డు కంటెస్టర్ కార్పొరేటర్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రూనాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాల నినాదంతో ఈరోజు ప్రచార కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి చే ప్రారంభించబడింది. ఈ సందర్భంగా తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బిఆర్ఎస్ అరాచక పాలనను అంతం అందించాలని తద్వారా రోడ్లు, పార్కుల బిఆర్ఎస్ పార్టీ నాయకుల కబ్జాలని అడ్డుకోవచ్చని ఈ ప్రచార కార్యక్రమంలో తెలియజేశారు. భారీ మెజార్టీతో తోటకూర వజ్రేష్ యాదవ్ అన్న గెలవబోతున్నారని దీనికి ప్రజల మద్దతు అవసరమని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మెరుగువెంకటేష్ యాదవ్, కవిడ కుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్, నందిత గౌడ్, నిర్మల దేవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ నగర్ ఐఐసిటి కమ్యూనిటీ హాల్‌లో బిఆర్ఎస్ సమావేశం

**కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి**



బోడుప్పల్, నవంబర్ 07 (వాయిస్ టుడే) : ఎన్నికల ప్రచారంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, ఆధ్వర్యంలో డివిజన్ మహిళలతో ఐఐసీటీ కౌమ్యూనిటీ హాల్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డా. ప్రితిరెడ్డి విచ్చేసి మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం మన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ పథకాలను పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ, ఏకపక్షంగా బిఅర్ఎస్ కి వోట్ వేసి పెద్దఎత్తున చామకూర మల్లారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బోడుప్పల్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చి రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శి మీసాల కృష్ణ, డివిజన్, ఆధ్యక్ష, కార్యదర్శులు, డివిజన్ పెద్దలు, ప్రత్యేకంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని తెలిపారు.

## గడపగడపకు గ్రామాలలో బీజేపీ ప్రచారం



కొత్తపల్లి కొత్త కొండాపూర్ 07(వాయిస్ టుడే) మంగళవారం రోజు కొత్తకొండాపూర్ గ్రామంలో బీజేపీ గడప గడప ప్రచారం బీజేపీ కొత్తపల్లి మండల వైస్ ప్రెసిడెంట్ రాచకొండ అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జవ్వాజి రమేష్, మునిగంటి గంగరాజు, బూర మహేందర్,మెంగని రాజు, వరాల మహేందర్, కమటం మహేందర్, ఎలకుర్తి కుమార్, బుర్ర మహేందర్, మెంగని మధు, వరాల రాజు, బుర్ర మనోహర్, సట్టు రాజు, బుర్ర సాయిరాం, బోడ సాయి మరియు వరాల సుధీర్ బీజేపీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 8 నవంబరు, 2023



## కాంగ్రెస్ ఎం ఎల్ ఎ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ కి సన్మానం చేసిన బద్దిపల్లి నాయకులు

కొత్తపల్లి బద్దిపల్లి నవంబర్ 07(వాయిస్ టుడే) మంగళవారం బద్దిపల్లి కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మీ అభిమానానికి చాలా సంతోషం ఇదే అభిమానం తో నాకోసం మన పార్టీ కోసం కష్టపడి నన్ను భారీ మెజారిటీ తో గెలిపించమని అన్నాడు ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడూరి పర్శరాం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధానకార్యదర్శి మునిగాల శ్రీనివాస్, గ్రామ శాక అధ్యక్షులు బత్తిని గణేష్, ఉప్పు అంజయ్య, తాండ్ర తిరుపతి, భూపతి గౌడ్,కొమురయ్య, స్వామి గౌడ్, తాండ్ర మహేష్, తాండ్ర సంజీవ్, ఆరపెల్లి రవి, తాండ్ర దిలీప్, గ్రామ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.



## కరీంనగర్ నియోజకవర్గ ప్రధాన పార్టీ అభ్యర్థులు మున్నూరుకాపు సామాజిక వర్గం వారే..

కరీంనగర్ జిల్లా, నవంబర్ 07 (వాయిస్ టుడే): కరీంనగర్ నియోజకవర్గం ప్రధాన పార్టీల అభ్యర్థులు మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన వారే కావడం విశేషం. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గంగుల కమలాకర్, బీజేపీ పార్టీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పురుమల్ల శ్రీనివాస్ ఉన్నారు. అయితే నియోజకవర్గ ప్రజలు ఓట్లు మరియు మరి ముఖ్యంగా మున్నూరుకాపు సామాజిక వర్గం ఓట్లు ఏ పార్టీ అభ్యర్థికి వేస్తారో వేచి చూడాలి.

## ఉద్యోగ, ఉపాధ్యాయులకు డిసెంబర్ 1వ తేదిన సెలవు ప్రకటించాలి

### టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ



కరీంనగర్, నవంబర్ 07 (వాయిస్ టుడే): ఈ నెల 30 న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల విధులు నిర్వహించ ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు మరుసటి రోజు డిసెంబర్ 1వ తేదిన సెలవు ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు నవంబర్ 29,30 తేదీల్లో ఎన్నికల విధులు నిర్వహించ బోయే నేపథ్యంలో మానసిక, శారీరక అలసటకు గురి అవుతారని , ఎన్నికల విధులలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ డిసెంబర్ ఒకటిన సెలవు ప్రకటించాల్సిన అవసరముందన్నారు. ఉద్యోగులు 30 తేదీ న రాత్రి 1, 2 గంటలకు ఇంటికి చేరే పరిస్థితి దరిమిలా తెల్లారి డ్యూటీ చేయడం చాలా కష్టతరమైనదన్నారు. ఎన్నికల విధులు ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించాల్సి ఉంటుందని అన్ని రకాల మౌలిక సదుపాయాలు, రెమ్యునరేషన్ సకాలంలో అందించాలని కోరారు. త్రాగు నీరు,భోజనాలు తదితర సదుపాయాలు కల్పించాలని కోరారు.



## మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి ఏమి లేదు

### ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే-డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల జిల్లా బ్యూరో(నవంబర్ 07,23) వాయిస్ టుడే :జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజీ జెడ్పీ చైర్మన్) ఆద్వర్యంలో మంగళవారం రోజున ధర్మపురి మండలంలోని కమలాపూర్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అంతకు ముందు ధర్మపురికి చెందిన సుమారు 50 మందికి పైగ యువత లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం మండల నాయకులతో కలిసి ప్రతి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజక వర్గంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి ఏమి లేదని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారు. తప్ప అర్హులైన పేద వారికి ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూనంనేని నామినేషన్

**లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుండి ప్రదర్శన**

**తరలి రావాలని శ్రేణులకు పిలుపు**

**హాజరుకానున్న నారాయణ**



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సిపిఎం, కాంగ్రెస్ ఇతర ప్రజా సంఘాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా, పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు బుధవారం నామినేషన్ వేయనున్నారు. కాంగ్రెస్, సిపిఐ ఒప్పందంలో భాగంగా కొత్తగూడెం స్థానాన్ని సిపిఐకి కేటాయించిన విషయం విధితమే. సిపిఐ రాష్ట్ర సమితి కూనంనేని ని అభ్యర్థిగా ప్రకటించారు. నామినేషన్ ను పురస్కరించుకుని లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా తెలిపారు.

**పాత్రికేయునిగా ప్రస్థానం..**

డిగ్రీ పూర్తి చేసిన తర్వాత కూనంనేని ప్రస్థానం పాత్రికేయునిగా ప్రారంభమైంది. విశాలాంధ్ర హైదరాబాద్ లో ఆయన సబ్ ఎడిటర్ ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. 1980 దశకంలో కొత్తగూడెంలో విశాలాంధ్ర విలేకరిగా పనిచేసేందుకు వచ్చిన ఆయన అత్యంత చురుకుగా వ్యవహరిస్తూ అనతి కాలంలోనే సమస్యలపై అవగాహన పెంచుకుని ఆయన రాసిన వార్తలు అప్పట్లో తీవ్ర చర్చనీయాంశలయ్యాయి. పార్టీ సభ్యునిగా అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించిన కూనంనేని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో కొత్తగూడెం మండల తొలి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అప్పట్లో ఆయన ఎన్నిక ఒక చారిత్రిక అంశంగా చెప్పుకున్నారు. ఆయన మండల అధ్యక్షునిగా ఉన్న సమయంలో రామాంజనేయ కాలనీ సహా పలు కాలనీలను నిర్మించారు. కొత్తగూడెం పట్టణ విస్తృతికి కృషి చేశారు. జిల్లా పరిషత్ సమావేశంలో తనదైన వాణిలో సాంబశివరావు సమస్యలను ప్రస్తావించి పలువురి ప్రశంసలు పొందారు. 1999, 2004 ఎన్నికల్లో సుజాత నగర్ నుంచి పోటీ చేసిన ఆయన ఓటమి చవి చూశారు. 2009లో కొత్తగూడెం నుంచి అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావును ఓడించి శాసనసభకు ఎన్నికయ్యారు. శాసనసభలో సిపిఐ పక్ష ఉప నాయకునిగా పనిచేసిన కూనంనేని బయ్యారం సహా పలు సమస్యలను ప్రస్తావించి ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బయ్యారం ఐరన్ ఓర్ పోరాటం సెగ కేంద్రాన్ని తాకిన విషయం ఉమ్మడి రాష్ట్ర ప్రజలు ఇంకా మరచిపోలేదు. 2014లో ఓటమి చెందిన కూనంనేని 2018 ఎన్నికల్లో సిపిఐ, కాంగ్రెస్ మధ్య అవగాహన ఉండడంతో కొత్తగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ ఒప్పందంలో భాగంగా సిపిఐకి కొత్తగూడెం స్థానం కేటాయించడంతో కూనంనేని బుధవారం నామినేషన్ వేయనున్నారు.

**పట్టణ కార్యదర్శి నుంచి రాష్ట్ర కార్యదర్శి దాకా..**

సాధారణ సభ్యునిగా కమ్యూనిస్టు పార్టీలో చేరిన కూనంనేని కొత్తగూడెం పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షునిగా కూనంనేని పని చేస్తూ రైతాంగ సమస్యలపై అనేక ఆందోళనలు నిర్వహించడంతో పాటు అప్పట్లో ఆయన రైతాంగ సమస్యలపై రాసిన వ్యాసాలు పలువురిని ఆకట్టుకునేవి. 2004లో సిపిఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2009లో శాసనసభకు ఎన్నిక కావడంతో కార్యదర్శి పదవి నుంచి తప్పుకున్నారు. 2018లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన కూనంనేని, 2022లో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం జాతీయ సమితి సభ్యులుగా, రాష్ట్ర కార్యదర్శిగా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా పని చేస్తున్నారు.

**నామినేషన్ కార్యక్రమానికి హాజరు కానున్న ప్రముఖులు :**

కొత్తగూడెంలో బుధవారం జరగనున్న కూనంనేని సాంబశివరావు నామినేషన్ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు పోట్ల నాగేశ్వరరావు, నాగా సీతారాములు, సిపిఐ నాయకులు పోటు ప్రసాద్, బి. అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్,సిపిఎం నాయకులు కనకయ్యతో పాటు టిజెఎస్ ఇతర ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నారు.



## మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనానికి బద్దిపల్లి మున్నూరు కాపు సంఘం కుటుంబసమేతంగా సభ్యులు

కొత్తపల్లి బద్దిపల్లి నవంబర్ 07(వాయిస్ టుడే) మంగళవారం కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు సంఘం పిలుపు మేరకు మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం కి బద్దిపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం నుండి అందరూ కుటుంబ సమేతంగా అందరూ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం లో బద్దిపల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రాచమల్ల కరుణాకర్,ఉపాధ్యక్షుడు రాచమల్ల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పోర్తి మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ రాచమల్ల మధు, మున్నూరు కాపు పెద్దలు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యవసరంగ రక్తదానం చేసిన పాపిగారి శ్రవీణ్



కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 7 ( వాయిస్ టుడే ) : మంగళవారం రోజు ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు కామారెడ్డి మండల కేంద్రానికి చెందిన పుష్ప అనే పేషంట్‌కి ఏ పాజిటివ్ రక్తం అవసరం కాగా వారి కుటుంబ సభ్యులు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించగా భిక్నూర్ మండలం బస్వాపూర్‌కి చెందిన శ్రవీణ్‌కి సమాచారం ఇవ్వగా అతను ఒక్క ఫోన్ కాల్‌తో స్పందించి వెంటనే కేబీఎస్ బ్లడ్ సెంటర్‌కు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. సకాలంలో స్పందించి రక్తదానం చేసిన పాపిగారి శ్రవీణ్ ని లిసేవా సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ అభినందించారు.

# తెలంగాణలో మున్నూరు కాపులను ఏకతాటిపైకి తీసుకురావడానికి కృషి చేశాను

**మున్నూరు కాపు బిడ్డగా పుట్టడం గర్వంగా భావిస్తున్నాను**

**నాకు అండగా నిలిచిన మున్నూరు కాపు కులబాంధవులకు కృతజ్ఞతలు**

**మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గంగుల కమలాకర్**



కరీంనగర్ జిల్లా, నవంబర్ 07 (వాయిస్ టుడే): కరీంనగర్ నగరంలోని రేకుర్తి రాజశ్రీ గార్డెన్స్ లో జిల్లా మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి గంగుల కమలాకర్. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ.. తెలంగాణలో మున్నూరు కాపులను ఏకతాటిపైకి తీసుకురావడానికి కృషి చేశాను. మున్నూరు కాపు బిడ్డగా పుట్టడం గర్వంగా భావిస్తున్నాను. ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలు కట్టబెట్టడంలో కులబాంధవులు ప్రముఖ పాత్ర పోషించారు అని అన్నారు. నాకు అండగా నిలిచిన మున్నూరు కాపు కులబాంధవులకు కృతజ్ఞతలు. నా రక్తాన్ని ధారబోసైనా కుల అభివృద్ధికి కృషి చేస్తాను. 7 దశాబ్దాల స్వతంత్ర పాలనలో కరీంనగర్ గడ్డపై ఒకసారి గెలిచినవారు... 2వ సారి గెలిచిన చరిత్ర లేదు. వెనుకబడిన కులాల బిడ్డకు ఏ పార్టీ టికెట్ ఇవ్వలేదు. ప్రపంచానికి అన్నం పెట్టే కులం మున్నూరు కాపు... కులబాంధవుల అండతో 2009లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచాను. నా కుల బాంధవులే నా బలం... నా నమ్మకం... నేను ఎదిగింది మీరిచ్చిన భరోసాతోనే మీ బలంతోనే మూడుసార్లు గెలిచాను. నాకు మంత్రి పదవినిచ్చి సీఎం కేసీఆర్ మున్నూరు కాపుల గౌరవాన్ని కాపాడారు. కరీంనగర్ జిల్లాలో మున్నూరు కాపు కులాన్ని బలోపేతం చేసిన ఘనత నాది. కబ్జాకు గురైన మున్నూరు కాపు సంఘం స్థలాన్ని స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేశాం.

ఒకప్పుడు మున్నూరు కాపులకు టికెట్ ఇచ్చేందుకు రాజకీయ పార్టీలు వెనుకడుగు వేశాయి... కానీ ఇప్పుడు ప్రతి రాజకీయ పార్టీ మున్నూరు కాపులకి టికెట్ ఇచ్చింది. అన్ని పార్టీలు మున్నూరు కాపులకు టికెట్ ఇవ్వడంలో కుట్రకోణం దాగి ఉంది. మున్నూరు కాపులను చీల్చేందుకు కుట్రలు చేస్తున్నారు. నాకు అండగా నిలిచిన కుల సంఘానికి కృతజ్ఞతలు. సీఎం కేసీఆర్ సహకారంతో వందల వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చి కరీంనగర్ అన్ని అభివృద్ధి చేశాను.

బిసి బిడ్డకు అధికారమిస్తే అభివృద్ధి చేస్తాడని నిరూపించాను. రాజకీయ జీవితంలో ఇప్పటివరకు నా కుటుంబానికే కాదు... కులానికి మచ్చ రాకుండా భయంతో భక్తితో పని చేశాను. నాలుగవసారి గెలిస్తే అసెంబ్లీలో గంగుల పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. గంగుల పేరు చిరస్థాయిగా నిలవకుండా విత్తనం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఒక గంగులనే కాదు మున్నూరు కాపు కులాన్ని గొడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించిన నా కులం కోసం నా జీవితకాలం పనిచేస్తాను. మరోసారి గంగుల అక్కడికి అవకాశం ఇవ్వండి. కాంగ్రెస్ బిజెపిలో అధికారంలోకి వచ్చింది లేదు పోయింది లేదు ఆ పార్టీలకు మీ విలువైన ఓటు వేసి వృధా చేయొద్దు. మరోసారి నన్ను గెలిపిస్తే మంత్రినై కరీంనగర్ అన్ని మరింత అభివృద్ధి చేస్తాను. మీరు ఇచ్చే బలం నాకు కొండంత అండ... కరీంనగర్ లో ఉన్న విజయాన్ని ఎవరు ఆపలేరు. నన్ను గెలిపించేందుకు కుల సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం ఆనందంగా ఉంది అన్నారు. తెలంగాణలో మున్నూరు కాపు కుల సంఘం బలోపేతమైంది. ఇప్పుడు ప్రతి పార్టీ మున్నూరు కాపుల వైపే చూస్తుంది. స్వయంపాలనలో మున్నూరు కాపులకు పెద్దపీట వేసిన ఘనత బిఆర్ఎస్ సీఎం కేసీఆర్ ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షులు తోట సత్యనారాయణ, జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, నగర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కర్ర రాజశేఖర్, మున్నూరుకాపు కుల బంధువులు పాల్గొన్నారు.



# చీడ పురుగుల్లాంటి నాయకులను తరిమికొట్టండి





## ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్

**వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో**

సమాజం యొక్క అభివృద్ధి ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే నాయకులను ప్రజలు ఎన్నుకొని ప్రజలను గందరగోళానికి గురిచేసి,అభివృద్ధి చేయకుండా ఆగం చేసే చీడపురుగుల్లాంటి నాయకులను తరిమికొట్టాలి ఎమ్మెల్యే నరేందర్ అన్నారు...

ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ రైల్వే స్టేషన్ రోడ్ లోని సాయి కన్వెన్షన్ హాల్లో ఫెర్టిలైజర్ అండ్ ఫెస్ట్ సైట్స్,సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా ఏర్పాటు చేసిన సమావేశానికి వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్,రాష్ట్ర రైతు విమోచన చైర్మన్ నాగుర్ల వెంకటేషర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తమ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే నరేందర్ కు తమ మద్దతు ప్రకటించారు

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

ఒక పేద బిడ్డకి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే కలెక్టరేట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్,ఇన్నర్ రింగ్ రోడ్,బస్ స్టేషన్,రోడ్లు,మోరీలు,24 అంతస్థుల హాస్పిటల్,బస్తి దవాఖాన,అండర్ గ్రౌండ్ డక్ట్,బండ్ అభివృద్ధి ఇలా ఎక్కడిక్కడ గొప్పగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇంత గొప్పగా చరిత్రలో నాకు ఇచ్చిన ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో రెండు సంవత్సరాలు కరోనాలో పోయిన చరిత్రలో నిలిచిపోయే విదంగా అభివృద్ధి చేశా. నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలు గులాబి పార్టీకి అండగా ఉన్నారని ఎదో జరిగిపోనట్టు కాంగ్రెస్ నాయకులు పుకార్లు షికార్లు చేసినంత మాత్రాన బిఆర్ఎస్ నాయకత్వానికి ఎం ఒరిగేది లేదన్నారు. మైనారిటీలంతా ఏకమై ఒక్కటిగా రోజు కొన్ని వందలమంది నాకు మద్దుతూగా సమావేశాలు ఏర్పాటు చేసి నన్ను ఆశీర్వదిస్తున్నారు. జక్కలొద్దిలో నా మీద పూర్తి నమ్మకంతో 8వేల మంది నాకు మద్దతు తెలిపి పార్టీలో చేరారు. ప్రజల బాగు కోసం కమిట్మెంట్ తొ పని చేస్తున్న అందుకే నాకు ప్రజలు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. ఇప్పుడు వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పరకాల అవ్వగారిల్లు వరంగల్ తూర్పు అత్తగారిల్లు అని మాట్లాడి వరంగల్ పోయి తప్పు చేశా అని మాట్లాడారు వాళ్లు ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారు.

5ఏండ్లు ఇక్కడ లెనోళ్ళకు ఎట్లా ప్రజలు ఓట్లు వేస్తారు.


రాజకీయాలు,పార్టీలు ఏవైనా ప్రజల అభివృద్ధి చక్రం నడవాలి అందుకే గొప్పగా అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ సర్కారును గెలిపించండి. కరోనా కష్టకాలంలో ఇప్పుడు బీజేపీ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే వారు అందుబాటులో లేరు నేను ప్రజల్లో ఉండి 25వేల మందికి నిత్యవసరకులు పంపిణీ చేసి రెమెడీసివర్ ఇంజక్షన్లు బెడ్స్ అందించాను. ఇప్పుడు వచ్చే ఈ కాంగ్రెస్ బిజెపి నాయకులు ఒకరు ఫామ్ హౌస్ లో మరొకరు పొర్ట్రీ లో ఉన్నారు తప్ప ప్రజల బాగోదు చూడలేదు. అయినా ఈ వర్ధన్నపేట,వంచనగిరి వాళ్లకు మన గోస పట్టదు. అందుకే ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ స్థితిగతులు తెలిసిన బిడ్డగా నన్ను ఎన్నుకోండి మరింత గొప్పగా అభివృద్ధి చేసి చూపిస్తా.. ఫెర్టిలైజర్ మరియు ఫెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నాను మునుముందు మీ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యి మీకు అన్ని విధాలా అండగా ఉంటాను. కారు గుర్తుపై ఓటు వేసి నన్ను అఖండ మెజారిటీతో గెలిపించండి.

# అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు.

**మొగ్ధంపూర్ అంతర జిల్లా చెక్ పోస్ట్ ను సోమవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి.**



కరీంనగర్, నవంబర్ 07 (వాయిస్ టుడే): ఎన్నికల ప్రక్రియ సమీపిస్తున్నందున, కరీంనగర్ కమీషనరేట్ నందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. దానిలో భాగంగా సోమవారం రాత్రి కరీంనగర్ లోని వన్ టౌన్, త్రీ టౌన్,ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పలు చోట్ల నాఖాబంది నిర్వహించామన్నారు. కరీంనగర్ వన్ టౌన్ మరియు ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహించగా 38 ద్విచక్ర వాహనాలు పట్టుబడగా, అందులో 20 ధ్రువపత్రాలు కలిగి ఉండి నెంబర్ ప్లేట్ లేనివని, మిగతా 3 రిజిస్ట్రేషన్ లేని వాహనాలకు ఈ - చలాన్ ద్వారా జరిమానా విధించగా, మిగిలిన 15 వాహనాలల్లో ఒక మద్యం సేవించి వాహనం నడిపగా కేసు నమోదు చేశామని, సరైన ధ్రువపత్రాలతోపాటు నెంబర్ ప్లేట్ కూడా లేని 14 వాహనాలను సీజ్ చేశామన్నారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాఖాచౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహించగా సరైన నెంబర్ ప్లేట్ మరియు ధ్రువపత్రాలు లేని 9 వాహనాలను సీజ్ చేయగా వాటిలో 7 ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు తనిఖీల్లో అనుమానాస్పద వ్యక్తులను సైతం గుర్తించి, విచారించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించామ్మనారు. రానున్న రోజుల్లో ఈ ఆకస్మిక తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామన్నారు.రాత్రి సమయంలో సరైన కారణం లేకుండా అనవసరంగా తిరిగే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల నిర్వహణ స్వయంగా పర్యవేక్షించిన అనంతరం మొగ్ధంపూర్ లో ఏర్పాటు చేసిన అంతరజిల్లా చెక్ పోస్ట్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసారు. సిబ్బందిని వాహన తనిఖీల గురించి అడిగి, సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. తనిఖీల్లో అన్నీ శాఖలకు చెందిన ప్రభుత్వ వాహనాలతోపాటు, పేషెంట్ లేని అంబులెన్సులను మరియు అన్నీ పోలీస్ విభాగాల వాహనాలను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్, ఇన్స్పెక్టర్లు వన్ టౌన్ రవికుమార్, త్రీ టౌన్ శ్రీనివాస్, ఎస్సైలు, స్వామి, ట్రాఫిక్ ఎస్సైలు నీలవేణి రాజు,రాసమళ్ళ సాగర్ లతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినిపల్లి నవంబర్07: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామనికి చెందిన గొర్ల కాపరి సంఘము అధ్యక్షులు గట్టు లాస్మయ్య, వార్డు సభ్యులు గంగినేని కరుణాకర్ మరియు 150 మంది బిఆర్ఎస్ నాయకులు మరియు నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మునిందర్, ఆనంద్ చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మి పతి గౌడ్, బోలుమాల శంకర్, తడగొండ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏనుగుల కనుకయ్య, ముంజ సతీష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు బోయిని ఎల్లేష్, ఎండీ బాబు, ధర్మయ్య, వెంకటేష్, ప్రేమ్ కుమార్, పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, ఎండీ హుస్సేన్, ఎండీ రఫీ, మల్కాపురం అనిల్, మండల నరేష్ , యువజన కాంగ్రెస్ నాయకులు నాగుల వంశీ గౌడ్ నిమ్మ వినోద్ రెడ్డి, శ్రీకాంత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



భీమదేవరపల్లి నవంబర్ 7 వాయిస్ టుడే ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ గౌడ సంఘ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు సతీష్ కుమార్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి వీరేశం కాంగ్రెస్ నాయకుడు, గౌడ సంఘ ఉపాధ్యక్షుడు కక్కెర్ల వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నేత మాచర్ల వెంకటేశ్వర్లు, గౌడ సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, జెడ్పిటిసి రవి, ఎంపీపీ అనిత రమేష్ ఎంపిటిసి సాతూరి రమ ఆంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరివాడు వినయ్ భాస్కర్

**భారీ మెజారిటీతో గెలిపిస్తే మంత్రి అవుతాడు**

**రజక సంఘం మరియు సెలూన్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**




హనుమకొండ (వాయిస్ టు డే) హనుమకొండ లోని న్యాశాయం పేట సమీపంలో రజక భవనంలో రజక సంఘం మరియు సెలూన్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యుడు బస్వరాజు సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి వినయ్ భాస్కర్ ఎంతగానో సేవ చేశాడని,అదేవిధంగా సెలూన్ అసోసియేషన్ కూడా 600 గజాలు ఇప్పించిన ఘనత వినయ్ భాస్కర్ కు దక్కుతుందన్నారు. మీరు గెలిపిస్తే ఎన్నికల తర్వాత మంత్రి అవుతాడని, మీకు మరిన్ని సేవలు చేస్తాడని ఈ సందర్భంగా తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత ఆత్మీయంగా పలకరించే వ్యక్తి వినయ్ భాస్కర్ అని, పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరికీ మంచి భవిష్యత్తు ఉందన్నారు.కెసిఆర్ అన్ని కుల సంఘాలకు ఎంతగానో ప్రాధాన్యత ఇచ్చారని,అదేవిధంగా మన కుల సంఘానికి కూడా రూ.6 కోట్లు నిధులు ఇచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిది,బిఆర్ఎస్ పార్టీదని అన్నారు.అలాంటి ప్రభుత్వానికి మనం ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.విస్తృతంగా ప్రచారం చేసి వినయ్ భాస్కర్ కు ఎక్కువ ఓట్లు పడేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. హనుమకొండలో వినయ్ భాస్కర్ చేసినన్ని సేవలు ఎవరు చేయలేదని, ఎక్కువ నిధులు తీసుకొచ్చి ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంతమంది వచ్చి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు మద్దతు తెలపడం ఆనందంగా ఉందని,అందరి ఆశీర్వాదం,సహకారంతో భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. నిరంతరం పేదల కోసం పనిచేసే వ్యక్తి వినయ్ భాస్కర్ అని,ఆపద వచ్చినప్పుడు ఆదుకునే వాడని, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని అన్నారు. మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో సన్నిహిత సంబంధం ఉందని, ప్రతి ఇంటిలోని వ్యక్తులు మాకు తెలుసని అన్నారు. గౌరవప్రదమైనటువంటి వృత్తి చేస్తున్నటువంటి రజకులకు, నాయి బ్రాహ్మణులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి వినయ్ భాస్కర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గడప కోటేష్ కుమార్ రూపొందించిన కరపత్రాలను బస్వరాజు సారయ్య ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు ఒక్కొక్క ఇంటికి ఈ కరపత్రాల ద్వారా వెళ్లి, కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం రజకుల అభ్యున్నతి కోసం ఏం చేసిందో తెలపాలన్నారు.కార్యక్రమానికి డాక్టర్ మధు చందర్ సభాధ్యక్షత వహించగా, కార్పొరేటర్లు చీకటి శారద ఆనంద్, నెక్కొండ కవితా కిషన్, మాజీ కార్పొరేటర్లు శివశంకర్,జోరిక రమేష్, నాయకులు సురేష్,గూడెల్లి రామచంద్రం,సమ్మయ్య,అంకయ్య, రాజు,సూర్య ప్రకాష్, రామస్వామి,సాంబయ్య, రమేష్, కృష్ణ, వేణు,నరేందర్, దుబ్బాకుల సారయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బిగ్ షాక్

-బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ కౌన్సిలర్ ముప్పిడి సునంద-శ్రీనివాస్

-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,

-బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



వేములవాడ, నవంబర్ 7 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. వేములవాడ పట్టణ 26వ వార్డ్ కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సునంద-శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు పడిగేల మహేష్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు రాంపల్లి రాంబాబులు బుధవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావుల సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పార్టీలో చేరిన వీరికి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ నరసింహా రావులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ముప్పిడి సునంద మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు వేములవాడ పట్టణాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ చెప్పిన మాటలను విశ్వసించి పార్టీలో చేరామని, రాబోయే రోజుల్లో చల్మెడ గెలుపు కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు పార్టీలో చేరడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, పార్టీ అభ్యున్నతి కొరకు కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో సముచిత స్థానం లభిస్తుందని హామీ ఇచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ యువ నాయకుడు కేటీఆర్ పై నమ్మకంతో పార్టీలో చేరడం శుభ సూచకమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి భవిష్యత్ లో తప్పనిసరిగా ప్రాధాన్యత ఉంటుందని, నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమ-లక్ష్మీ రాజాం, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాదాడి గజానంద రావు, తీగల రవీందర్ గౌడ్, నరాల దేవేందర్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, గోలి మహేశ్, యాచమనేని శ్రీనివాసరావు, జడల లక్ష్మీ-శ్రీనివాస్, నాయకులు గూడూరి మధు, గోపు బాలరాజ్, అక్రమ్, వాసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ విశ్వవిద్యాలయ కబడ్డీ పోటీలకు వివేకానంద విద్యార్థుల ఎంపిక

కరీంనగర్, నవంబర్ 07 (వాయిస్ టుడే): ఇటీవల శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడామైదానంలో నిర్వహించిన డిగ్రీ మరియు పి.జి కళాశాలల అంతర కళాశాలల కబడ్డీ టోర్నమెంట్ లో స్థానిక వివేకానంద డిగ్రీ పి.జి కళాశాలకు చెందిన విద్యార్థులు జి.సిద్ధూ, డి.లారెన్ కుమార్ లు అద్భుత ప్రతిభ కనబరచి ఈ నెల 9, 10, 11 తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ %జీఛీఖ% లో జరిగే అంతర్ విశ్వ విద్యాలయాల కబడ్డీ పోటీలలో శాతవాహన విశ్వవిద్యాలయ కబడ్డీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పన్నాల శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వి. ఆగంరావు, ప్రిన్సిపాల్ డా. సి.హెచ్ శ్రీనివాస్, ఎవో. బి. శ్రవణ్ కుమార్, ఎసివో. బి. సంపత్ కుమార్, బి.రామేశ్వర్ రావు, అధ్యాపక బృందం అభినందించారు.



# పనిచేసే నాయకుడికి పట్టం కట్టండి

**బారాస రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు**

బోయినపల్లి నవంబర్ 07 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామంలో మంగళవారం రోజున బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని నవంబర్ 30వ తేదీన కారు గుర్తుకు ఓటు వేసి చొప్పదండి ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్ ను గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు గడపగడపకు వెల్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు. చెన్నాడి అమిత్ రావు, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్. ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, ఎఎంసి చైర్మన్ లెక్కల సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ చిక్కాల సుధాకర్ రావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కొనుకటి లచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సంధి సంపత్, మధు, రాజు, శ్రీనివాసరెడ్డి, భీమనాథుని రమేష్,నల్లగొండ అనిల్ కుమార్ గౌడ్, సంభలక్ష్మి రాజం,దాసరి సుధాకర్, అమ్మిగల్ల బాబు కన్నం సాగర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొనవారు.

## కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 07: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో గ్రామ సర్పంచ్ మేచినేని నవీన్ రావు, కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ముందుగా కురిక్యాల గ్రామానికి వచ్చిన కొత్త జైపాల్ రెడ్డికి గ్రామ యువకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్త జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కొందరు కొత్త కొత్త వారు ఓట్ల కోసం తిరుగుతున్నారని ఈ ఎన్నికల్లో గెలవకపోతే నేను చచ్చిపోతానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సెంటిమెంటును వాడుకుంటున్నాడని అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరారు, బి ఆర్ ఏస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండలంలోని బూరుగు పల్లి గ్రామంలోనే ఉంటాడని, అదే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏ జిల్లానో, ఏ మండలమో ఇక్కడున్న సగం మందికి తెలియదని అన్నారు, ఈ 15 రోజులు కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా సుంకే రవిశంకర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు, ఇక్కడున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేను రెండుసార్లు ఓటమి చెందిన మూడవసారి గెలవకపోతే ఆత్మహత్య శరణ్యం అంటున్నాడని ఆత్మహత్య చేసుకునే అవసరం తనకేం వచ్చిందని అతను డాక్టరే కదా ఉద్యోగం చేసుకొని బతకచ్చు కదా అని అన్నాడ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం లేదని ఈ ఎన్నికలలో తప్పుకుంటేనే మంచిదని సూచన చేశారు, ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ తిరుమలరావు సర్పంచులు మెచినేని నవీన్ రావు వేముల అంజి, కంకణాల విజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోయినిపల్లి మండల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆర్థిక సహాయం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 07: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన సోమవారం రోజున వాసాల సంతోష్ పిసి (టిఎస్ఎస్ పి) తండ్రి వాసాల లక్ష్మీనారాయణ గుండెపోటుతో మరణించగ మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృశ్య మండలంలో ఉన్న అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు బోయినిపల్లి మండల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున 30300 రూపాయలు జమ చేసి వారికి ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా పి ఈ టీ సంతోష్ మాట్లాడుతూ ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నమని అన్నారు.



## బిఅర్ఎస్ పార్టీలోకి చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి విశాల్

వాయిస్ టుడే వర్ధన్నపేట : వర్ధన్నపేట మున్సిపాలిటీ 3వ మరియు 10వ వార్డు కు చెందిన 50 మందికి పైగా కాంగ్రెస్స్ మరియు బిజెపి పార్టీల నుండి బిఅర్ఎస్ పార్టీలోకి అరూరి విశాల్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరందరికీ అరూరి విశాల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది... పార్టీలో చేరిన వారిలో ఇల్లందుల యాదగిరి, బర్ల సోమయ్య, కొండేటి శేఖర్, పసునూరి శ్రీకాంత్, అర్ర గౌతం, తుమ్మల రెడ్డి, కన్నం శశికాంత్, మరియు మారపల్లి శివ వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండేటి మధు తదితరులు పాల్గొన్నారు.

## తోట లక్ష్మీకాంతరావుకు టికెట్ రావడంతో బాణాసంచ కాల్చి సంబరాలు...



కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 7 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం లోని తోట లక్ష్మీకాంతరావుకు టికెట్ రావడంతో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్న యువసేన నాయకులు. గత 20 సంవత్సరాలుగా జుక్కల్ నియోజకవర్గంలో ప్రజాసేవ చేస్తూ రాజకీయ అనుభవం గల వ్యక్తిని, విద్యావంతుడు, ప్రజాదరణ ఉన్న నాయకుడిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, తోట లక్ష్మీ కాంతారావు కి జుక్కల్ నియోజకవర్గం టికెట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. తోట లక్ష్మీకాంతరావు యువసేన నాయకులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసి మరియు జుక్కల్ నియోజకవర్గం సర్వనాశనం చేసిన హనుమంత్ షిండే ఓటమి కొరకు పోరాటం చేసి ప్రజలను చైతన్యం చేస్తాం మరియు హనుమంత్ షిండే ను రాజకీయ సమాధి చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు తెలియపరుస్తాం, కచ్చితంగా జుక్కల్ అభివృద్ధి కావాలి అంటే మరియు ప్రజల సమస్యల గురించి అసెంబ్లీలో మాట్లాడడానికి, ప్రశ్నించే గొంతుక లక్ష్మీ కాంతారావు ని గెలిపించాలి, ప్రజలు ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లక్ష్మీ కాంతారావు యువసేన మారుతి, కాద్రెవర్ కొలావార్ పండరి, రాజు, బుడగ జంగం సందీప్, బుడగజంగ్ల వార్ రాజు సౌండ్కేవార్ నలమెల్వార్ విఠల్, సాయి గోవింద్ వార్, తదితరులు పాల్గొన్నారు.





## జనసంద్రంగా మారిన వేములవాడ

### నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్

వేములవాడ, నవంబర్ 7 (వాయిస్ టుడే): వేములవాడ నియోజకవర్గ ప్రజలతో తనది రాజకీయ బంధం కాదని కుటుంబ బంధం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. ర్యాలీ అనంతరం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లె నా సొంత ఊరే అన్నారు. ప్రజల ఆకాంక్షలు అవసరాలు తెలిసిన తాను అన్ని వేళలో మీకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని దీనికి నాంది వేములవాడలో జరగాలని వేములవాడ నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. "మీరు వేసే ఓటు కేసీఆర్ కుటుంబం బాగుపడడానికి వేస్తారా? మీ కుటుంబం బాగుపడడానికి వేస్తారా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే మీ కుటుంబానికి, మీ పిల్లల భవిష్యత్తుకు వేసినట్లు'అని అన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఆది ప్రజలను వేడుకున్నారు, వేములవాడ ప్రజలు పులి పిల్లలు అని అన్నారు. కోట్ల రూపాయలు వెదజల్లి ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారని అలాంటి పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.



## అభివృద్ధిని చూసి పెద్దన్నకు ఓటు వేయండి

నర్సంపేట 7 నవంబర్ (వాయిస్ టుడే) నర్సంపేట మండలం గురిజాల క్లస్టర్ పరిధిలో కొన్ని నెలల క్రితం అకాల వర్షాల వల్ల పంటలకు నష్టం జరిగితే ముఖ్యమంత్రి ఒక ఎకరానికి దేశంలో ఎక్కడ లేని విదంగా 10 వేలు నష్ట పరిహారం అందించి రైతుల ను ఆదుకున్నారని రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న కోమల రాజమల్లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురిజాల గ్రామంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని ఇంటి ఇంటికి ప్రచారం నిర్వించారు.ఓటర్లు ను కలుస్తూ పెద్దన్న చేసిన అభివృద్ధిని వివరించారు. నాయకులు మాట్లాడుతూ.. మన గురిజాల క్లస్టర్ పరిధిలోని గ్రామాలలో 855 మంది రైతలకు ఒక కోటి యాభై లక్షల రూపాయల చెక్కులను రైతులను రాజకీయాలకు అతీతంగా అందించారని రైతు సంక్షమమే ద్వేయంగ పని చేస్తున్న ముఖ్యమంత్రినీ మరో సారి ఎన్నుకోవడం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,క్లస్టర్ ఇంఛార్జి,గ్రామ పార్టీ అధ్యక్షుడు,మండల పార్టీ ఉప అధ్యక్షుడు,గ్రామ యూత్ అధ్యక్షుడు,మాజీ ప్రజప్రతినిధులు,గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ పశ్చిమ బీజేపీ అభ్యర్థిగా రావు పద్మ నామినేషన్

హనుమకొండ (వాయిస్ టుడే) వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ స్థానానికి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన రావు పద్మ మంగళవారం హనుమకొండలోని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఎల్.రమేష్ కు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. నామినేషన్ దాఖలు కు ముందు ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నామినేషన్ దాఖలు చేశారు రావు పద్మ వెంట మాజీ ఎమ్మెల్యే శ్రీ మర్తినేని ధర్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, ఉన్నారు.

## ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా: నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ (వాయిస్ టు డే) : ప్రజాదీవన యాత్రలో భాగంగా మంగళవారం హన్మకొండ 59 వ డివిజన్ లో అల్లిపుర మెయిన్ రోడ్, ఎక్సైజ్ కాలని రోడ్ నంబర్-9, భవాని నగర్, ఇందిరా నగర్, స్నేహ నగర్ టెంపుల్ రోడ్ నంబర్.12, వికాస్ నగర్, భవాని నగర్ సర్కిల్, శ్రీనివాస్ కాలని, సుమంగళి ఫంక్షన్ హాల్ మీదుగా సాగి తిరుమల బార్ జంక్షన్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో ఇటు వరంగల్ పశ్చిమలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికరారంలోకి వస్తుంది. ఏ అకాంక్షలతోనైతే సోనియా గాంధీ తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిందో ఏ ఆకాంక్షలు నెరవేరక పోవడంతో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గద్దెదిన్చుతారని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని అన్నారు. వరంగల్ పశ్చిమ ప్రజలు ఎం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ పాలనతో విసుగు చెందారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పి. రవి కిరణ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, ఏ.నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, మహమ్మద్ మజ్హర్, జిల్లా మహిళా చైర్మన్ బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



తొర్రూర్ 7 నవంబర్ (వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రతికంతము దేవేందర్ రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్యమైన నాయకులు పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఓడించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ సైనికుల పనిచేయాలని కోరారు అనంతరం కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రతి కుటుంబానికి చేరే విధంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్ళు వెలికట్ట గ్రామ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, దొడ్డ వినయ్ బాబు, కుల సంఘాల జేఏసీ కన్వీనర్ వెంకన్న గౌడ్ ఎస్ఎంసి చైర్మన్ మడిపెద్ది సారయ్య, బిఆర్ఎస్వి కేయూ గొల్లపల్లి మహేష్, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,యాకూబ్ 160 మంది నాయకులు తదితరులు చేరారు.

# కాశిబుగ్గలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం

**నాపై చూపిస్తున్న అభిమానానికి మీకు రుణపడి ఉన్నా..**

**బిసి ల ఎదుగుదలకు బిజెపి కట్టుబడి ఉంది**

**వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో**

21వ డివిజన్ వరంగల్ తూర్పు బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు గడప గడపకూ ప్రచారం నిర్వహించడం జరిగింది. కాశిబుగ్గ చౌరస్తా నుండి సిద్ధయ్య హోటల్ మీదుగా తిలక్ రోడ్, ఎల్.బి.నగర్, లోతుకుంట, తారక రామ వీధి, ఆదర్శవీదిలో ప్రతీ ఇంటిలోకి వెలుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు పడుతూ స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ... ఈ రోజు హైదరాబాద్లో నిర్వహించే సభలో ప్రధాని మోడీ బిసి డిక్లరేషన్ ను ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. బిసిలకు బిజెపి పెద్దపీట వేస్తుందనడానికి బిసి ముఖ్యమంత్రి అని ప్రకటించడమేనన్నారు. బిసిలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ఏ గడపకు వెళ్లినా ప్రజల నుంచి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని తెలిపారన్నారు. ఎంత మంది ఎమ్మెల్యేలు మారినా మా జీవితాల్లో మాత్రం ఎటువంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఇప్పుడున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందేమి లేదని విమర్శించారు. ఎంత సేపు అధికారం కోసం, అదికారంలోకి వచ్చాక ఆధిపత్యం, పెత్తనం కోసం



పోట్లాడుకున్నారే తప్ప అభివృద్ధిపై ఎంతమాత్రం దృష్టి పెట్టలేదన్నారు. ఎమ్మెల్యే అంటె రాజులా ప్రవర్తించారే తప్ప ఒక సేవకుడిగా ఎన్నడూ ప్రవర్తించలేదన్నారు. అలా ఉండుంటే ప్రజలు మల్లీ మీకే అధికారం ఇచ్చేవారన్నారు.

గత 15 సంవత్సరాలుగా ఏ అధికారం లేకపోయినా కూడా నియోజకవర్గంలో ప్రజలతో కలిసి ఉంటున్నానని, ఎప్పటి కప్పుడు వారి సమస్యలను తెలుసుకుంటూ, వారి కష్టాలలో ఉన్నప్పుడు వారికి అండగా ఉంటున్నానని తెలిపారు. తనకు అధికారమే ముఖ్యం కాదని.. ప్రజలు గత రెండు దశబ్దాలుగా ఇన్ని సమస్యలతో ఇబ్బంది పడుతున్నాగానీ ఇంత మంది ఎమ్మెల్యేలు మారుతున్నా గానీ నియోజకవర్గం అప్పుడు ఎలా ఉందో ఇప్పుడూ అలానే ఉందన్నారు. గత పాలకులు ఏ సమస్యకూ పరిష్కారం చూపలేదన్నారు. వారి పార్టీలలో అంతర్గత కుమ్ములాటలు, ఆధిపత్యం కోసం కొట్లాటలు తప్పిస్తే ప్రజల సమస్యలను పట్టించుకోవడమే మర్చిపోయారని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలోనే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడగటానికి ఏ ముఖం పెట్టుకొని వస్తారని విమర్శించారు. వరంగల్ ప్రజలు చైతన్య వంతులని ఇక మీదట మీ మాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

చెరువుల పరిరక్షన కమిటీ అధ్యక్షులు పెరుమాల్ల లక్ష్మణ్, 20వ డివిజన్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గంజి సాంబయ్య ప్రదీప్ రావు కి సంఘీభావం తెలుపుతూ ప్రచారంలో పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారిలో బింగి సారంగపాణిగారు, రాజేందర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన అధ్యక్షులు దోమల భవాని శంకర్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఆకెన వెంకటేశ్వర్లు, కోమాకుల నాగరాజు, అపురూప సాయి, కందుకూరి శ్రీనివాస్, సిద్దోజు శ్రీనివాస్, బైరి మురళీ క్రిష్న, నాగవెల్లి సునీల్, మామిడాల సురేష్, ఇమ్మడి రాజేందర్, కొత్తకొండ సతీస్, వంగరి ప్రదీప్, వేయిగండ్ల శ్రీనివాస్, కొలిపాక సాంభశివుడు, గుడికందుల జగన్, కె.యాదగిరి, గాదె బిక్షపతి, గుర్రపు సత్యనారాయణ, బింగి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ లో భారీ చేరికలు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (వాయిస్ టుడే): కామారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముఖ్యమంత్రి, కేసీఆర్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న గ్రామాలు, తాండాలు, కాలనీలు. ఏకగ్రీవ తీర్మానాలు చేస్తూ స్వచ్ఛందంగా బిఆరెస్ కప్పుకుంటున్న ప్రజలు. అడ్లూరు, రామేశ్వర్ పల్లి, దేవునిపల్లి, లింగాయపల్లి, రాజంపేట, గర్గుల్, అన్నారం, మద్దికుంట, కంచర్ల ఆరేపల్లి గ్రామాలతోపాటు కామారెడ్డి పట్టణంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన 1500 మహిళలను, పురుషులు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఇవాళ బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయినా వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతం నుండి పోటీ చేయడం మన అందరి అదృష్టం అని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో పోటీ చేయాలని గతంలో నేనే ఆహ్వానించానని తెలిపారు. రానున్న రోజుల్లో కామారెడ్డి నియోజకవర్గం ముఖ్యమంత్రి సారధ్యంలో మరింతగా అభివృద్ధి చెందుతుందనీ అన్నారు. కులాలు మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు మద్దతు ప్రకటించడం ఆనందంగా ఉందనీ ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలా పనిచేసే ముఖ్యమంత్రి కెసిఆర్ కు భారీ మెజార్టీ ఇవ్వాలనీ కోరారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు అభివృద్ధి ఏ విధంగా ఉంది తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అభివృద్ధి ఏ విధంగా ఉందనే విషయం ప్రజలు గమనించాలని అన్నారు. విధ్వంసమైన కులవృత్తులను ప్రోత్సహించి వారికి జీవన భృతి కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందనీ గొల్ల కురుమల అభ్యున్నతి కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ విశేషంగా కృషి చేశారనీ మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసి జీవనభృతిని కల్పించారనీ తెలిపారు. కామారెడ్డి జిల్లాగా ఏర్పడిన తర్వాత గణనీయమైన అభివృద్ధి సాధించింది. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు మద్దతుగా గొల్ల, కురుమ సామాజిక వర్గాలు ఏకగ్రీవ తీర్మానాలు చేయడం సంతోషంగా ఉందనీ అన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గంలో బిఎల్ఎఫ్ ప్రచారం

### సిద్ధిరాములు వద్ద డబ్బు లేదు, ప్రజలే నా బలం అంటున్నాడు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిఎల్ఎఫ్ పార్టీ తన ప్రచారాన్ని నిర్వహిస్తూ పేదల బలమెంటో పెద్దలకు చూపెట్టవలసిన అవసరం ఇప్పుడు మనకు వచ్చిందని అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇందిరా నగర్,రాజీవ్ కాలనీ,డ్రైవర్కాలనీ,గుమస్తా కాలనీ, తదితర కాలనీల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. (నవంబర్,8,న) బుధవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా ,కామారెడ్డి విక్లి మార్కెట్ ,మున్నూర్ కాపు సంఘం,నుండి,ర్యాలి,ఉంటుంది,ప్రతి బీడీ కార్మికులు, పేదలు ఈ కార్యక్రమానికి తరలిరావాలన్నారు. సిద్ధి రాములు వద్ద డబ్బు లేదని ప్రజలే తోడుగా ఉన్నారని, కార్మికుల పేదల సత్తా ఏంటో చూపెట్టవలసిన అవసరం వచ్చింది అన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలు పెట్టుబడిదారులకు వరంగా మారాయని ఎన్నికల సమయం లో మీకు అన్నిట్లో మేము ఉన్నామని చెప్పి ఎలక్షన్లు అయిపోయిన తర్వాత మనలను పట్టించుకోనే వారే ఉండరని, కార్మికుల, పేదల గురించి మాట్లాడే రాజకీయ నాయకుడే లేడు అన్నారు. మన గురించి మాట్లాడే వ్యక్తి సిరిగాద సిద్ధిరాములు ను కామారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు, యం, ఆంజనేయులు, బిఎల్ ఎఫ్ నాయకురాలు సిరిగాద సబిత, బిఎల్ఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు, గంగామణీ,కర్రెవార్ నాగెష్,సైయ్యద్, స్వామి, స్వప్న, మల,లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం.



మునగాల నవంబర్ 7 (వాయిస్ టుడే ): మునగాల మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ పక్కనే ఉన్న హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విరాళం ఇచ్చిన దాతలు నల్లపాటి శ్రీనివాస్ ప్రమీల దంపతులు 41 రోజుకు 41 వెయ్యి, 21 రోజుకి 21000 నలబోలు కృష్ణారెడ్డి బ్రదర్స్(కోదాడ), 41 రోజుకు పెరుగు శ్రీ కనకదుర్గ మిల్క్ సెంటర్, మునగాల వారు 41 రోజుకు సరిపడా ఇస్తారాఆకులు కుంచం హరికుమార్ సుధా దంపతులు, ఒక రోజుకు సరిపడా కూరగాయలు అనంతుల గురునాథం అనురాధ దంపతులు ఈ కార్యక్రమానికి సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ సలహాదారులు నల్లపాటి శ్రీనివాస్ ,దేవాలయ గోశాల చైర్మన్ వంగవీటి వెంకట గురుమూర్తి,దేవాలయ చైర్మన్ తడకమళ్ళ శ్రీనివాస చారి , వైస్ చైర్మన్ వల్లోజు వెంకన్న , ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాసరావు , దేవినేని రవి , పల్లె సాగర్ రెడ్డి ,బరాకతి గూడెం పుల్లారెడ్డి గురుస్వామి, సాంబ స్వామి, సంజీవరెడ్డి స్వామి ,వీర స్వామి స్వామి, కొమ్ము వీధరావు స్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు .

## టిఆర్ఎస్వి , మల్లన్న యువసేన ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం.

- టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పాషా.



మునగాల నవంబర్ 7(వాయిస్ టుడే) : మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో కోదాడ నియోజకవర్గం టిఆర్ఎస్వి,మల్లన్న యువసేన ఆధ్వర్యంలో తెరాస అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుని ఆకాంక్షిస్తూ గడప గడప కు బీ ఆర్ ఎస్ ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన బొల్లం మల్లయ్య యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించి రెండవసారి కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగురవేసేలా ఆశీర్వదించాలని కోరారు. గత ప్రభుత్వాలలో రైతులకి కరెంటు కోతల వల్ల రాత్రిపూట పొలాల దగ్గరికి వెళ్లి పాముకాటు వలన చనిపోయిన సందర్భాలను గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులకి 24 గంటల కరెంటు, రైతు బీమా రైతు బంధు, ఆడపడుచులకి కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ఒంటరి మహిళలకి పెన్షన్, వితంతు పెన్షన్ ,ఆసరా పెన్షన్లను, బీడీ కార్మికులకు చేనేత కార్మికులకు అధిక మొత్తంలో ఇస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. విద్యార్థులకు గురుకులాలను ఏర్పాటు చేసి మధ్యతరగతి నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకి మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం పూట అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. డిసెంబర్ మూడో తారీఖున బీఆర్ఎస్ పార్టీ 100 సీట్లు గెలిచి తెలంగాణ తెలంగాణలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడుతుందని కోదాడ నియోజకవర్గం నుంచి 50 వేల మెజారిటీతో బొల్లం మల్లయ్య యాదవ్ గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకు పాముల సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ వల్లపు రెడ్డి రామిరెడ్డి, షేక్ దస్తగిరి, రషీధ్,యూత్ అధ్యక్షుడు వీరు, టిఆర్ఎస్వి మునగాల మండల అధ్యక్షుడు బెల్లంకొండ ఉపేందర్, కిట్టు, సాయి, ఉపేందర్, పాల్గొన్నారు.

## సుభాష్ రెడ్డి స్వగ్రామం జనగామలో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (వాయిస్ టుడే): ప్రముఖ వ్యాపారవేత్త సుభాష్ రెడ్డి స్వగ్రామం జనగామలో ఒకరికి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి రాగా వారికి మంగళవారం ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కామారెడ్డి జిల్లా జనగామ గ్రామానికి చెందిన పాత సిద్దయ్య అనారోగ్యనికి గురై వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఎస్ ఆర్ ఫౌండేషన్ ను సంప్రదించగా ఫౌండేషన్ సభ్యులు స్పందించి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత తిమ్మయ్య సుభాష్ రెడ్డి దృష్టికి తీసుకువెల్లగా వారు వెంటనే వారి కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిబిపేట మండల వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సైదుగారి అశోక్ గౌడ్, ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఓట్లకు ఒక ఇంఛార్జి నీ పెట్టినా కామారెడ్డిలో గెలిచేది బీజేపీనే..

**క్షేత్ర స్థాయిలో అందే ప్రతి సంక్షేమ పతకం వెనుక కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయి**

**కామారెడ్డిలో అవినీతి అంతం - బీజేపీ పంతం**

**బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (వాయిస్ టుడే): బీబీపెట్ మండల కేంద్రానికి చెందిన 63 మంది బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వేంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో కాషాయ కండువా వేసుకొని బీజేపీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ కామారెడ్డిలో ముఖ్యమంత్రి గారు ఓటమి భయంతో 100 ఓట్లకు ఒక ఇంఛార్జి నీ పెట్టీ ఓటర్లను మభ్యపెడదాం అని చూస్తున్నారని, కానీ 100 ఓట్లకు ఒక్క ఇంఛార్జి కాదు 1 ఓటు కి ఒక ఇంఛార్జి నీ పెట్టినా కామారెడ్డి లో గెలిచేది బీజేపీ నే అని ధీమా వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలు తమ పథకాలు గా చెప్తున్నారనీ కానీ క్షేత్ర స్థాయిలో అందే ప్రతి సంక్షేమ పతకం వెనుక కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయనీ అన్నారు. అవినీతి అంతం – బీజేపీ పంతం అని, ఇప్పుడు కామారెడ్డి ప్రజలకు కూడా అవినీతి అంతమే కావాలనీ అన్నారు. ఒక్క సారి బీజేపీ కి ఓటు వేస్తే అభివృద్ధి విషయంలో ముందుకు సాగుతుంది అని అన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గం షాక్ లో బిఅర్ఎస్ పార్టీ

### రోజు రోజుకు ఖాళీ అవుతున్న ఎల్లారెడ్డి నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ మదన్ మోహన్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



కామారెడ్డి ఎల్లారెడ్డి ప్రతినిధి, నవంబర్ 7 (వాయిస్ టుడే): ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రచారంలో భాగంగా ఈరోజు గడపగడపకు మదనన్న ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై నాగిరెడ్డి పేట్ మండలం మాల్తుమ్మెద్ద సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ రామకిష్టయ్య, వార్డ్ మెంబర్లు బోయిని రాజు, కర్రె నారాయణ, నాయికోటి చంద్రయ్య, నాయికోటి నాగభూషణం, నాయికోటి అంజయ్య వీరితో పాటు వివిధ పార్టీల నాయకులు మదన్ మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందనీ ఎల్లారెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం.



మునగాల నవంబర్ 7 (వాయిస్ టుడే ): మునగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్ల మల్లయ్య యాదవ్ గెలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప్పుల జానకి రెడ్డి మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఎవరికీ దక్కలేదని బీఆర్ఎస్ ప్రభుత్వం పై ,కేసీఆర్ పై ప్రజలు వ్యతిరేకత చూపిస్తున్నార,ని వచ్చే ఎన్నికల్లో మార్పు కోరుతున్నారని , నవంబర్ 30న జరిగే ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొత్తం పద్మావతికి మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోదాడ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని అన్నారు. డిసెంబర్ 9న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, కూక్కడపు లక్ష్మయ్య, గండు అంజయ్య ,ఎండి రసిద్ ,బీం పంగు శంకర్ ,అక్కెనపల్లి రవి, జానకి రాములు, మెడిసినిమెట్ల రామచంద్రయ్య, మేడిపల్లి సత్యనారాయణ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు కళారంగంలో రాణించాలి

### మండల ఇంచార్జి మానుపాటి పాపమ్మ




నర్సంపేట 7 నవంబరు, (వాయిస్ టుడే): చెన్నారావు పేట మండలంలోని కెజిబివి పాఠశాలలో మండల స్థాయి కళా ఉత్సవం పోటీలను చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ ప్రారంభించారు. ఈ పోటీలకు మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలలో చదువుతున్న 9,10,11,12 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కళా ఉత్సవంలో 10 అంశాల పై పోటీలను నిర్వహించారు. గాత్ర సంగీతం, జానపదం,వాయిద్య సంగీతం నృత్యాలు,విజువల్ ఆర్ట్స్,శాస్త్రీయ నృత్యాలు, ఇండిజీనస్ గేమ్స్,డ్రాయింగ్ ,నాటికలు మొదలైన అంశాల నుండి ఒక్కొక్క విభాగం నుండి ఒక్క క్క ఒక్కరు పాల్గొన్నారు. ఈ మండల స్థాయిలో గెలుపొందిన కళాకారులు జిల్లా స్థాయిలో 9,10వ తేదీలలో పాల్గొనాలని కళా ఉత్సవం పోటీల ఇంచార్జి పాపమ్మ తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటుగా కళాత్మక రంగంలో కూడా రాణించాలని తెలిపారు. ఈ పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.జి.బి.వి. స్పెషల్ ఆఫీసర్ జ్యోతి,పాపయ్య పేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర రావు ఉపాద్యాయులు పోలేపల్లి రవి,సంతోష్ కుమార్, ఎర రవీందర్, సరితా, శైలజ, తేజస్విని, మాధవి, వెంకటేశ్వర్లు, సృజన, దేవిక, ఇందిర, ఎం.ఆర్.సి సిబ్బంది అశోక్, స్వప్న, సిఆర్పీ లు సంపత్, స్వామి, బాలు, శిల్ప, హేమాలత తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ పర్యటన



పరకాల(వాయిస్ టుడే) ఆత్మకూరు మండలం, కటాక్షపురం గ్రామంలో మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణకి బిజెపి కండువా కప్పి భారతీయ జనతా పార్టీ లోనికి ఆహ్వానించిన అనంతరం బిజెపి గడపగడపకు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నా డా. పగడాల కాళీ ప్రసాద్ రావు పరకాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, ఎంపీటీసీ భయ్యా రమా–రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బలవంతుల రాజు, బిజెపి సీనియర్ నాయకులు వంగాల బుచ్చిరెడ్డి, మాడిశెట్టి రవీందర్, పూజారి సత్యనారాయణ,ఆర్ టి ఐ యాక్ట్ శ్రావణ్ కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి గిరిధర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గోదాసి చిన్న, బూత్ అధ్యక్షుడు వాడేకారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రజలను నమ్ముకుంటే....
# బి ఆర్ ఎస్ పైసలు పోలీసులను నమ్ముకుంది

- గ్రామాల్లో కేసీఆర్ ఇష్టమైన లిక్కర్ దొరుకుతుంది
- హరీష్ రావు నటనకు ఆస్కార్ ఇవ్వాలి
- నిరుద్యోగ భృతి ఇవ్వలేని కేటీఆర్ దుబ్బాకకు ఏ మొహం పెట్టుకొని వస్తావ్
- తొమ్మిదేళ్లుగా ఎంపీగా ఏమి చేశావు
- లక్షారం గ్రామాన్ని తీసుకున్న దత్తత తీసుకున్న ఎంపీకి దుబ్బాకలో ఒక విలేజి దొరకలేదా
- బిజెపి గెలుపు ఖాయమైంది... మెజార్టీ కోసం వేచి చూస్తోంది
- తొక్కి తోలు తీసి డబుల్ బెడ్ రూమ్ పట్టాలి ఇప్పిస్తా ..
- ఆశ శ్వాస దుబ్బాక ప్రజలే: ఎమ్మెల్యే రఘునందన్ రావు



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 7, సిద్దిపేట జిల్లా దుబ్బాక కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను దోచుకున్న పైసలు పోలీసులను నమ్ముకుంటే బిజెపి ప్రజలను నమ్ముకుని ఎన్నికల రణరంగంలో దిగిందని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు మంగళవారం దుబ్బాక మారెమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సందీప్ పాత్ర కలసి ఆయన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దుబ్బాకలో నామినేషన్ దాఖలు చేశారు స్థానిక శివాజీ విగ్రహం నుంచి ప్రారంభమైన ర్యాలీ దుబ్బాక మున్సిపాలిటీ లోని ప్రధాన వీధుల గుండా పోచమ్మ గుడి వరకు నాలుగు గంటల వరకు సాగింది అక్కడ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడారు సాయంత్రం మారు దాటితే అనారోగ్యానికి గురైన ప్రజలకు డాక్టర్లు దొరకరు కానీ కెసిఆర్ కు ఇష్టమైన లిక్కర్ మాత్రం పుష్కలంగా దొరుకుతుందని ఎద్దేవా చేశారు నదులకు నడక నేర్పిన కేసీఆర్ గోదావరిపై రూపాయలు లక్ష కోట్లతో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ పనికి రాకుండా పోయిందని నేనే మేధావిని నేనే ఇంజనీర్ 60 వేల పుస్తకాలను చదివిన కేసీఆర్ లెక్కనే కాళేశ్వరం కట్టారని నదుగ నడకంత సముద్రంలో కలిసిపోయిందని ప్రతి వ్యక్తిపై లక్షణార అప్పు మోపారని ఆరోపించారు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఒక్క నోటిఫికేషన్ వెయ్యలేదని వేస్తే పేపర్ లీకేజ్ ల పేరుతో రద్దు చేస్తుందని దేనికి కలత చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగ కుటుంబాల ఇంటికి మంత్రి హరీష్ రావు ఎందుకు ఉరకలేదని హరీష్ నటనకు అస్కర్ అవార్డు ఇవ్వొచ్చని హరీష్ నటనతో నట సౌరబౌమూడు ఎన్టీఆర్ ఆత్మ గేస్తుందన్నారు యువమేల సమ్మేళన పేరుతో దుబ్బాకకు వస్తున్న మంత్రి కేటీఆర్ ఏ మొహం పెట్టుకొని వస్తున్నారని మీ మేనిఫెస్టోలో రాసుకున్న ఉద్యోగాల నోటిఫికేషన్ నిరుద్యోగ భృతి మంజూరు చేసిన తర్వాతనే రావాలని యువత నిలదీయాలని పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి ఎంపీ పరిధిలోని గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయమంటే ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఏమో పటాన్ చెరువు నియోజకవర్గంలోని లకుడారం గ్రామాన్ని దత్తత తీసుకున్నారని దుబ్బాక నియోజకవర్గం లోని ఏ ఒక్క గ్రామం ఎంపీకి గుర్తుకు రాలేదని ఆరోపించారు తొమ్మిదేళ్లుగా ఎంపీగా పనిచేస్తున్న ప్రభాకర్ రెడ్డి దుబ్బాకకు నిధులు ఇవ్వకుండా గజ్వేల్ సిద్దిపేట నియోజకవర్గాలకు నిధులు ఎలా కేటాయిస్తారని విమర్శించారు రఘునందన్ గెలిచి ఏమి చేసిండనే సన్నాసులకు నియోజకవర్గంలోని రోడ్లమీద నడిచే అక్క చెల్లెలను వంద పడకల ఆసుపత్రికి వెళ్లే రోగులను దుబ్బాక బస్టాండ్ లో సేద తీర్చే ప్రయాణికులను అడిగి తెలుసుకోవాలని సవాల్ విసిరారు.

డబుల్ బెడ్ రూమ్లో నివాసముండే లబ్ధిదారులకు బిజెపికి ఓటేస్తే పట్టాలు రావాని బెదిరిస్తున్నారని రఘునందన్ రావును నమ్ముకుంటే తొక్కి తోలు తీసి పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

## కోరుట్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఏగరవేయాలి-జువ్వాడి

వాయిస్ టుడే : మెట్ పల్లి ప్రతినిధి నవంబర్:07: కోరుట్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగ్ రావు అధ్యక్షతన 26 వార్డుల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య నాయకులు,కార్యకర్తలు పార్టీ గెలుపుకు పలు సలహాలు సూచనలు చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ పట్టణంలోని 26 వార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులుగా నిలబడి కోరుట్ల నియోజకవర్గ%శీ% పార్టీ జెండా ఎగురవేయాలని అలాగే రాష్ట్రంలో పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో తెచ్చేందుకు కృషి చేయాలని ఈ 25 రోజులు కష్టపడితే పార్టీ అధికారంలోకి వస్తదని అలాగే నియోజకవర్గంలో తన గెలుపుకు అందరూ ఏకతాటిపై వచ్చి కృషి చేయాలని విన్నవించారు.ప్రతి కార్యకర్తలకు తాను వెన్నుంటానని అందరితో కలుపుకపోయి ఎవరికి ఏ సహాయ సహకారం కావాలన్నా ముందుంటానని మీరందరూ కష్టపడి నా గెలుపుకు కృషి చేయాలని మీ కృషి కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,పూదారి నర్సాగౌడ్, కౌన్సిలర్ యమ రాజయ్య, మల్లాపూర్ మాజీ జెడ్పిటిసి ఎలాల జలపతి రెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందె మారతి,మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ హాఫీజ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అందే భవితరాణి, బాస చిన్నమ్మ, రోహిణి బేగం,హరిత, పూదరి రాము గౌడ్, కొమ్ముల సంతోష్ రెడ్డి, ముఖిమ్, షకీల్, కంబ సురేష్ ,పుల్ల రాజా గౌడ్, సోమిడి శివ ,పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించండి : ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజనమ్మ

వాయిస్ టుడే: మెట్ పల్లి ప్రతినిధి నవంబర్:07 కోరుట్ల నియోజకవర్గం లోని మెట్ పల్లిపట్టణంలోని 20వ వార్డులో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి కల్వకుంట్ల సరోజనమ్మ తనయుడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తరపున కారు గుర్తుకు ఓటు వేసి కుమారుడు కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రచారం చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ కల్వకుంట్ల విద్యాసాగర్ రావుని నాలుగు సార్లు మీ ఆశీర్వాదంతో గెలిచి అన్ని వర్గాల వారితో కలిసి అభివృద్ధి చేశారని మరోసారి ఎమ్మెల్యేగా తన కుమారుడిని గెలిపించి మరింత కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రానావేని సుజాత సత్యానారాయణ,కౌన్సిలర్స్ వుజాగిరి లక్ష్మీ,శ్రీనివాస్, కొమిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, ఏనుగందుల వనజ,మార్గం లక్ష్మీ హనుమాన్లు,అంగడి పురుషోత్తం,వేముల ప్రభాకర్, ఒజ్జల శ్రీనివాస్,జరుపుల భారతి,గాజ రాజారెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కి మానవతా రాయ్ రాజీనామా

తల్లాడ, వాయిస్ టుడే: సత్తుపల్లి కాంగ్రెస్ టిక్కెట్టు ప్రకటించకపోవటం వల్ల కోటూరు మానవతా రాయ్ రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖ ని టీపీసీసీ ప్రెసిడెంట్ కి పంపినారు.... సత్తుపల్లి టికెట్ మట్టా రాగమయికి కేటాయించారు. అదీ నాచకపోవడం వల్ల రాజీనామా చేశారు. ఈయన ప్రదాన కార్యదర్శిగా వున్నాడు. ఓయూ నాయకుడు. రాహుల్ గాంధీ తో మంచి పరిచయం వుంది. టికెట్ గురుంచి మల్లి ఒక్కసారి ఆలోచించాలి అని 9,10 తేదీలు లో కాంగ్రెస్ పార్టీ ఇండిపెండెంట్ గా నామినేషన్ వస్తా అని కాంగ్రెస్ పార్టీ కి డెడ్ లైన్ పెట్టాడు.

# ఎన్నికల్లో ఎన్నికల సంఘ మార్గదర్శకాలను పాటించాలి
## ఎన్నికల అధికారి వికాస్ రాజ్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే 7)

అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల సంగ మార్గదర్శకాలను పాటిస్తూ విధులను నిర్వ హించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.

మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్. బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, అదనపు సీఈఓ లు లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ తదితర అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి డాక్టర్ వినీత్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.




ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ నామినేషన్స్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని చెప్పారు. నవంబర్ 18న రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో బాగంగా తనిఖీలలో పట్టుబడిన నగదు, బంగారం, ఇతర ఆభరణాలు సీజ్ చేసి ఈ.ఎస్.ఎం.ఎస్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు.

ఎన్నికల ప్రచారానికి సంబంధించి నిర్వహించే సమావేశాలు, సభలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు.

జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని చెప్పారు. ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ఓటరు స్లిప్పులు పంపిణీ ప్రక్రియ

పర్యవేక్షణకు జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీ పై సమీక్ష నిర్వహించాలని అన్నారు.

గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి పోలింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రింటు, ఎలక్ట్రానిక్, కేబుల్, సిటి, సోషల్ మీడియాలో వచ్చే పెయిడ్ న్యూస్, అడ్వర్ టైజ్ మెంట్లు నిశిత పరిశీలన చేయాలని చెప్పారు.

అనంతరం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అనుమతులు జారీలో ఎలాంటి జాప్యం జరుగకుండా జారీ చేయాలని చెప్పారు. అనుమతులు జారీ చేయుటపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, డిటి రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## బీఎస్పీలో ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్ బాబు




వాయిస్ టుడే, బోధన్: పట్టణంలో హస్తకళ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ అమర్నాథ్ బాబు బిఆర్ఎస్ పార్టీని వేడి అమర్నాథ్ బాబుతో పాటు పలువురు నాయకులు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో చేరారు. పోదు నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి పలువురు నాయకులు బి ఎస్ పి లో చేరారు. అమర్నాథ్ బాబుకు బీఫామ్ అందజేశారు.

## పిడిఎస్ గోదాంపై పోలీసుల మెరుపు దాడి

**బియ్యం కన్నా తుపాకులు కత్తులు లభ్యం...**
**విస్తుపోయిన పోలీసు ఉన్నతాధికారులు సిబ్బంది**



వాయిస్ టుడే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిజాం కాలనీలో ఓ గోదాంలో పిడిఎస్ బియ్యం నిల్వవున్నట్టు సమాచారంతో పోలీసుల దాడి గోదాంలో పిడిఎస్ బియ్యం కన్నా తుపాకీ కత్తులు తల్వార్లు లభ్యం కావడంతో విస్తు పోయిన పోలీసులు పిడిఎస్ బియ్యం దందా నడిపించే నిర్వాహకుడు మాలపల్లికి చెందిన మీర్ హంమ్జాద్ బెగ్ గుర్తించిన పోలీసులు అదుపులో వున్నట్టు ఉన్నట్టు సమాచారం తండ్రి సైతం గతంలో వివిధ కేసుల్లో తీహార్ జైల్లో శిక్ష అనుభవించినట్టు గుర్తించిన పోలీసులు పూర్తి వివరాలు సేకరించే పనిలో పడ్డా సౌత్ రూరల్ వెంకటరమణ.

## కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని ప్రతి గడపగడపకు తీసుకెళ్తాం

**జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల జిల్లా బ్యూరో (నవంబర్ 07) వాయిస్ టుడే : జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున క్యాంపు కార్యలయం ధర్మపురి లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.మీడియా సమావేశంలో అడ్లూరి మాట్లాడుతు కాలేశ్వరం ప్రాజెక్టును భారతదేశంలో ఎక్కడ లేని విధంగా నిర్మించారని లక్షలాది మంది రైతులకు కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు ప్రచారాలు చేసుకోవడం జరిగింది.మేడిగడ్డ ప్రాజెక్టు ద్వారా లక్షలాది మంది రైతులకు నీరందిస్తామని చెప్పి దాన్ని నిర్మింపజేసి ఇప్పుడు అది కుంగిపోగానే సంబంధిత శాఖ మంత్రి గా ఉన్న హరీష్ రావు ఎందుకు స్పందించడం లేదు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ హాయంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని మేడిగడ్డ ప్రాజెక్టుగా మార్చడం జరిగింది.సెంట్రల్ డ్యామ్స్ సేఫ్టీ అథారిటీ వారు మేడిగడ్డ ప్రాజెక్టుపై ఇచ్చిన 11 అంశాల పైన రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ గాని, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు గాని లేదా ఇంజనీరింగ్ అధికారులు కానీ ఇప్పటివరకు సమాధానం ఎందుకు ఇవ్వడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలోని ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు గ్రావిటీ ద్వారా మీరు అందించే అవకాశం ఉండేది.ప్రాజెక్టు రీ డిజైనింగ్ పేరుతో కమిషన్లకు ఆశపడి లక్షలాది కోట్ల రూపాయలను దోచుకోవాలనే ఉద్దేశంతో కాలేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం జరిగింది.కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చిన మొత్తాన్ని దోచుకొని దాన్ని దాచుకోవాలి అన్న రీతిలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వ్యవహరించడం జరిగింది.కాలేశ్వరం ప్రాజెక్టు ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఏటీఎం లాగా మారిపోయింది. మంచి జరిగినప్పుడు ఆర్భాటాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు ఈ మేడిగడ్డ ప్రాజెక్టులో ఇంత లోపం జరిగితే ఎందుకని దాని గురించి మాట్లాడడం లేదు.కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గడపగడపకు తీసుకెళ్తాం అని అడ్లూరి పాత్రికేయుల సమావేశం లో తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య విజయం కోసం కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న చేరికల పర్వం

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి ):- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అంటూ కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కాంగ్రెస్ లోకి చేరారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఆలేరు నియోజకవర్గం లోని గుండాల మండలం పెద్దపడిశాల,గంగాపురం గ్రామాల నుండి, యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి, బొమ్మలరామారం మండలం తూముకుంట,చీకటిమామిడి గ్రామాల నుండి,రాజపేట మండలం రేణిగుంట, తుర్కపల్లి మండలం మల్కాపురం,ఆత్మకూరు మండలం తుక్కాపురం, గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# నాడు మూసివేతలు.. నేడు ప్రారంభోత్సవాలు..

- సీఎం నాయకత్వంలో పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు
- శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి విజయానికి ఏకగ్రీవ మద్దతు..




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా పారిశ్రామిక రంగం తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొందని, నేడు సీఎం కేసీఆర్ నాయకత్వం లో రాష్ట్రవ్యాప్తంగా వేలాది పరిశ్రమలు ప్రారంభమవుతున్నాయని శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

మంగళవారం పటాన్చెరు మండలం పాటి గ్రామ చౌరస్తాలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పటాన్చెరు ఫౌండ్రీస్ అసోసియేషన్ సమావేశానికి శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరు మీద పటాన్చెరు నియోజకవర్గంలో 6 వేలకు పైగా పరిశ్రమలు తమ ఉత్పత్తిని కొనసాగిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ సులభతర వాణిజ్య విధానం తీసుకుని వచ్చి నూతన పరిశ్రమలకు రాష్ట్రాన్ని స్వర్గధామంగా తీర్చిదిద్దారని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, శంకర్ యాదవ్, అసోసియేషన్ ప్రతినిధులు ఆనంద రెడ్డి, వెంకటేశ్వర్లు, ఐలా అధ్యక్షులు రమేష్, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

**ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి..**

పటాన్చెరు నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ తెలిపారు. పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా జరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎన్నికల అనంతరం ఫోటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు అనిల్, లక్ష్మారెడ్డి, వీరేశం, నరసింహ, మరియు కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, పవన్, శంకర్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం మే వస్తున్న..!

## అవినీతి గుండాల రాజ్యం కావాలా? స్వచ్ఛమైన సోమారపు పాలన కావాలా ! : మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ..



పెద్దపల్లి జిల్లా: నవంబర్. 7 (వాయిస్ టుడే) గోదావరిఖని. స్వతంత్ర అభ్యర్థి గా రంగంలోకి దిగిన సోమారపు సత్యనారాయణ ఈ రోజు 35,36 వ డివిజన్ లలో 5 ఇంక్లైన్ మండల అధ్యక్షుడు డేవిడ్ రాజు,డాక్టర్ మోహన్ బాబు అధ్యక్షతన విట్టల్ నగర్,సిక్ హాస్పిటల్,తిలక్ నగర్ లో ప్రచారం కొనసాగించారు, ఈ కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడు తూ ఎలక్షన్స్ వచ్చాయని అందరూ మీ దగ్గరికి ఓట్లు అడగటానికి వస్తారని కాని ఓటు వేసేముందు అభ్యర్థుల యొక్క విద్య అర్హత ఏంటి, పనిచేయగలడ, నిధులు సమకుర్చ గలడా, అందరిని కలుపుకొని పోయే మనస్తత్వం ఉందా అని చూడాలని, తాను అధికారంలో ఉన్నపుడు ఎక్కడ అవినీతి లేకుండా పాలన కొనసాగించానని, ఎక్కడ లేని విధంగా సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,వీది దీపలు,24 గంటలు మంచి నీటి సౌకర్యం కల్పించానని, మహిళల ఉపాధి కోసం ఏడు కోట్లు నిధులు సమకూర్చానని, తాను 450 కోట్ల నిధులు తీసుకువచ్చానని ఇప్పటివరకు ఆ నిధులు కూడా ఖర్చు చేయలేక పోయారని ,ఈ ఐదు సంవత్సరాలలో రామగుండం అభివృద్ధి కుంటుపడి పోయిందని తిరిగి మళ్ళీ గెలుపొందాక రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా ప్రతి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేస్తానని తెలియపరిచారు. మీరు ఓటు వేసేముందు ఒక్కసారి ఆలోచించాలని స్వచ్ఛమైన నాయకుడు పాలన కావాలా అవినీతి, గుండాల రాజ్యం కావాలా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య మాజీ మేయర్ రాజమణి, కుసుమ, పంచ షీలా, రజిని, ఖాను, మరిశెట్టి సాగరు మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ, కోదాటి ప్రవీణ్, వడ్లూరి రవి,వీరన్న, బిక్షపతి, చంద్రశేఖర్ గౌడ్, సురేష్, రాయాలింగు, పాశం రాజు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 4.35 లక్షల విలువైన గంజాయి పట్టివేత

భద్రాచలం, నవంబర్ 07 (వాయిస్ టు డే ) భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకు మంగళ వారం కూనవరం చెక్ పోస్ట్ , భద్రాచలం వద్ద విజయ లక్ష్మి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ కు చెందిన మామిండ్ల విజయ్ కుమార్, తుమ్మ కొమ్మ రాకేష్ మరియు తుమ్మ కుంట ప్రవీణ్ లు హైదరాబాద్ లో కూలి పనులు చేసుకుంటున్నారు, వీరు మోటార్ సైకిల్ పై 16 కిలోల గంజాయి ని ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలోనీ సీలేరు పరిసర ప్రాంతాలలో ఒక గుర్తు తెలియని వ్యక్తీ వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్ లో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తుల కు అమ్మటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఇట్టి పట్టుబడిన ముగ్గురు నిందితుల వద్ద నుండి 16 కిలోల గంజాయి ఒక మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోనును స్వాధీనం చేసుకోవడం జరిగింది వీటి విలువ 4.35 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురిని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## 100 కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందాళ !



ఖమ్మం, నవంబర్ 07 (వాయిస్ టు డే ) పాలేరు నియోజకవర్గ పరిధి లోని బీరోలు గ్రామంలో ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. తిరుమలాయపాలేం మండలం బీరోలు గ్రామం లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ లో చేరాయి. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితులమై బి ఆర్ ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కందాల ప్రజలందరి మేలు కోరుతూ వ్యక్తిగత సహాయ సహకారాలు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే కాందాల కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన పై నమ్మకం తో బిఆర్ఎస్ లో చేరిన వారికి అన్ని వేళలా, అన్ని విధాలుగా అండగా ఉంటానని కందాళ హామీ ఇచ్చారు.

# సిపిఐ(ఎం) అభ్యర్థిగా మట్టిపెల్లి సైదులు



కోదాడ, నవంబర్ 7(వాయిస్ టుడే ప్రతినిధి) సిపిఐ(ఎం) సూర్యాపేటజిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పనిచేస్తున్నారు. సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవాపురం గ్రామంకు చెందిన వీరిని... కోదాడ నియోజకవర్గ అభ్యర్థిగా రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. మట్టిపెట్టి సైదులు సీపీఐ (ఎం) పార్టీ పూర్తి కాల కార్యకర్తగా కొనసాగుతున్నారు. భార్య నిలిమా గృహిణి. వీరికిఒక పాపమానస ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు.

సూర్యాపేటజిల్లా మోతే మండలం రాఘవపురం గ్రామానికి చెందిన మట్టిపెల్లి రామచంద్ర, ఎల్లమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉండగా వారిలో చిన్న కుమారుడు. మట్టి పెల్లి సైదులు వీరిదినిరుపేద వ్యవసాయ కార్మిక కుటుంబం. రాఘవాపురం గ్రామంలో 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలో చదువుకున్నారు. తన తర్వాత 6 నుండి 10 వరకు నామవరం జడ్పీ హైస్కూల్ లో చదువుకున్నారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులై విద్యార్థి సంఘమైన ఎస్ఎఫ్ఐలో, ఆ తర్వాతయువజన ఉద్యమాలలో చురుకైన కార్యకర్తగా పనిచేశారు. ఎస్ఎఫ్ఐ మోతే మండల కన్వీనర్గా ఆ తరువాత ఆ నాలుగు సంవత్సరాలు సూర్యాపేట డివిజన్ పార్టీ ఆఫీస్ కార్యదర్శిగా పనిచేశారు. 2004లో డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిగా, 2009లో వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా ఎన్నికై.2014 లో సూర్యాపేట జిల్లా కావడంతో తొలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 2023లో కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్నికయ్యారు. సూర్యాపేట జిల్లాలో అనేక గ్రామాలలో భూ పోరాటాలు, కూలి ఉద్యమాలు నిర్వహించారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్ లు, రైతాంగానికి మద్దతు ధర, దళిత, గిరిజనులకు మూడు ఎకరాల సాగుభూమి, స్మశాన వాటికల కోసం జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లాలో ప్రధానంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని27 గ్రామాలలోపేదలను సమీకరించి, భూ ఉద్యమాలు నిర్వహించారు. కోదాడ నియోజకవర్గం మోతే మండలం విబాలాపురం, అప్పన్న గూడెం, మోతే గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు ఇవ్వాలని ఉద్యమాలు నిర్వహించిన సందర్భంగా పోలీసులు దాడి చేసిఅక్రమ కేసులను బనయించడం జరిగింది. ఆర్టీసీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉద్యమాలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మంత్రి ఇల్లు ముట్టడి సందర్భంగా పోలీసుల దాడిలో స్వల్ప గాయాలుఅయ్యాయి. చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరి గ్రామంలో ఉన్న నిరుపేద 25బేడ బుడగ జంగా కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించి ఆ కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించారు. పెన్ పహాడ్ మండలం సింగారెడ్డి పాలెం గ్రామంలోప్రభుత్వం నిర్మించిన 126 వెంటనే పంపిణీ చేయాలని ఉద్యమాలు నిర్వహించి అర్హులైన ఇండ్లు తగ్గేలా పోరాటం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 71, 72 సర్వే నెంబర్లు నివాస ఉంటున్నా పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం సుదీర్ఘకాలంగా నిర్వహించిన పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని రెండు నెలల పాటు జిల్లాలోసుదీర్ఘ పోరాటాలు నిర్వహించి వారికి అండగా ఉన్నారు. ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సార్లు కలెక్టరేట్ ముట్టడి లు, ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాలు చేశారు. ఉపాధి హామీలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి మెట్లకు పారితోషకం ఇవ్వాలని వారి హక్కుల సాధనకై ఏర్పాటైన గ్రామీణ ఉపాధి హామీ మెట్ల సంఘ రాష్ట్రకో కన్వీనర్ గా పనిచేశారు. పాలేరు జలాలు మోతే మండల ప్రజానీకానికి ఇవ్వడం ద్వారా మండలంలో త్రాగు సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని మండల ప్రజల్ని సమీకరించి అనేకఉద్యమాలు నిర్వహించారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా కోదాడ నియోజకవర్గంలోని మోతే, మునగాల, నడిగూడెం మండలాలకు సాగునీరు అందించాలని సకాలంలో నీటిని విడుదల చేయాలని రైతాంగాని సమీకరించి నీటి విడుదలపై పోరాటాలు నిర్వహించారు. సూర్యాపేట– ఖమ్మం జాతీయ రహదారి విస్తరాలలోభూములు,ఇండ్లు కోల్పోతున్నరైతులకు, పేదలకు మార్కెట్ రేటు ప్రకారంనష్టపరిహారం చెల్లించాలని పోరాటం చేయడం మూలంగామండలంలో 52 మంది రైతులకు ఇల్లు కోల్పోయిన పేదలకునష్టపరిహారం అందించడం జరిగింది. బిజెపి,నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజాస్వామికంగా తీసు కొచ్చిన చట్టాల రద్దు కోసం కొనసాగించిన రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి జిల్లాలోనాయకత్వం వహించారు. 170 రోజులు ఢిల్లీ సరిహద్దుల్లో సాగిన రైతాంగ పోరాటంలో కూడా భాగస్వామ్యం అయ్యారు. 2006 సంవత్సరంలో కుల వివక్షత కు వ్యతిరేకంగా సిపియం పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సైకిల్ యాత్రలో 11 రోజులు 205 గ్రామాల్లో సైకిల్ యాత్ర నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్నారు.

**మట్టిపెల్లి సైదులు**

ప్రస్తుతంసిపిఎం జిల్లా కార్యదర్శ సభ్యునిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గతంలోఎస్ఎఫ్ఐ మండల మోతే కన్వీనర్ గా, డివైఎఫ్ఐ, సూర్యాపేట డివిజన్ కార్యదర్శి గా, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శిగా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా, సూర్యాపేట డివిజన్ పార్టీ కమిటీ సభ్యునిగా పనిచేశారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

ముఖ్య అతిథులుగా వజ్రేష్ యాదవ్, మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



ఘట్కేసర్, నవంబర్ 07 (వాయిస్ టుడే) : ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మరియు జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, హాజరైనారు.

**వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ...**

కాంగ్రెస్ అనుకుంటే... సారు ఉండడు – కారు ఉండదు, కేసీఆర్ పాలనలో విసిగిపోయిన ప్రజలు BRSని ఒడించడం ఖాయం అని, మేడ్చల్లో మల్లారెడ్డి పతనం మొదలయింది అని కాంగ్రెస్ గెలుచుడు ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్ నామినేషన్ దాఖలు

జే.ఎ.సి. అధ్వర్యంలో కదిలిన ముదిరాజ్ నాయకులు, మహిళలు.



తూప్రాన్, నవంబర్, 7.వాయిస్ టుడే ప్రతినిధి. భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్ నామినేషన్ దాఖలు చేస్తున్న శుభతరునంలో గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు గజ్వేల్ తరలి వెళ్ళిన వారిలో ఉన్నారు.గజ్వేల్ నియోజకవర్గం జేఏసీ ఆధ్వర్యంలో సుమారుగా 20000 మందిని అన్ని గ్రామాల నుంచి అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలించడం జరిగింది. జేఏసీ చైర్మన్ రొట్టెల శీనన్న, వైస్ చైర్మన్ పిట్ల సాయి బాబా ముదిరాజు, హేమ సురేష్ వైస్ చైర్మన్ ఉప్పరి గోపాల్ సార్ సలహాదారు సత్యనారాయణ సార్ సలహాదారు జేఏసీ నాయకులు ప్రతి ఒక్కరు పేరుపేరునా కృషితోనే విజయ విజయవంతం చేయడం జరిగింది తిమ్మాపురం వెంకన్న సలహాదారు అగ్రహారం ఎంకన్న సలహాదారు తదితరులు పాల్గొన్నారు.

## యువనేత సిద్ధార్థ ఆధ్వర్యంలో భారీగా యువకుల చేరిక



వాయిస్ టుడే, నవంబర్ 7 : మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామ పంచాయితీకి చెందిన 100 మంది కాంగ్రెస్, సీపీఎం పార్టీలకు రాజీనామా చేసి ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.నల్లమోతు సిద్ధార్థకు గజమాల వేసి అభినందించారు. గ్రామంలోని యువకులతోపాటు సిద్ధార్థ డాన్స్ చెసి ఉత్సాహపరిచాడు.

## కోల్ బెల్ట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా...! రాజ్ ఠాకూర్..



పెద్దపల్లి జిల్లా, నవంబర్. 7 (వాయిస్ టుడే) గోదావరిఖని: కాంగ్రెస్ పార్టీ సంఘటిత అసంఘటిత కార్మిక విభాగం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో జిడికె 2ఎ ఇంక్లైన్ ఓవర్ మైన్ కిరణ్ తో పాటు 100మంది సింగరేణి కార్మికులు మంగళవారం సాయంత్రం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... అండర్ గ్రౌండ్ గనులు వస్తాయి ఉద్యోగాలు వస్తాయి అనుకుంటే ఓపెన్ కాస్ట్ లు చేసి ఉద్యోగులను తగ్గిస్తున్నరాని అన్నారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలని చుస్తుందాని, ఎంతటి పోరాటం చేయడానికైన వెనకడుగు వెసెది లేదు ప్రైవేట్ పరం కనివ్వం అని అన్నారు..

ఒక్క సారి అలోచన చేయండి.. ఈ ప్రాంతంలో ఎలా దోపిడి జరుగుతుందో అలోచన చేయాలని అన్నారు.. ప్రజా హితం కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.. దేశనికి వెలుగులు ఇచ్చిన సింగరేణి కార్మికులకు ఇన్ కాం ట్యాక్ తో పాటు ఇతర ట్యాక్ ను మినహాయింపు చేయాలని రాహుల్ గాంధీ గారు చెప్పారని, సైనికుడికి ఇచ్చే గౌరవం ఇవ్వాలని అన్నారు. యువ మిత్రులందరు ఉద్యమించాలి, దోపిడి పాలనను ప్రశ్నించాలని అన్నారు.



## తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబ పాలన నుండి విముక్తి చేయాలి

నర్సంపేట 7 నవంబరు (వాయిస్ టుడే): నర్సంపేట పట్టణంలోని 4,6,16వ డివిజన్ల లోని కొప్పు అశోక్ గాంధీ ఈదుల శ్రీను ఈదుల స్వామి చేరాలు సందీప్ ప్రదీప్ ఆధ్వర్యంలో వారితో పాటు 250 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, మీరు ఇచ్చే ధైర్యమే నాకు బలం అని అన్నారు, మాధవ రెడ్డి నాయకత్వంలో పనిచేసే ప్రతి కార్యకర్త గర్వపడేలా ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలులోకి వస్తాయని, ముఖ్యంగా మహిళలకు ?2500 వంటగ్యాస్ ?500 ,200 యూనిట్ల విద్యుత్తు ఉచిత సరఫరా. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 10 లక్షల నుండి 20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ?3016 రూపాయలు, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల వరకు ఉన్నత చదువులకు అవకాశం కల్పిస్తామని అన్నారు.ద్వారక పేట, సర్వాపురం గ్రామాలు ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఉన్నప్పుడు వాటిని నర్సంపేట మున్సిపాలిటీలో కలిపి భూములకు విలువలు వచ్చేలా చేసామని మున్సిపాలిటీలో కలిస్తే మౌలిక వసతులు వస్తాయని ఆ రోజు మున్సిపాలిటీలో కలిపామని ఈ ప్రాంత స్థానిక ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు సర్వాపురం మౌలిక వసతులను కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పరచడానికి చేతి గుర్తు పైన ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతరావు ప్రకటన..

### నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఐదు సార్లు ఓడిపోయిన సౌదాగర్ గంగారాం కు ఐ కమాండ్ నో

కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 7 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం లోని ఎస్సీ రిజర్వుడ్ కాన్స్టెన్సీ అయినా జుక్కల్ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేరు ప్రకటించడంలో కాంగ్రెస్ పార్టీ ఐ కమాండ్ ఆలస్యం చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో కార్యకర్తల్లో గత నెల రోజులుగా ఎదురుచూపులతో ఉత్కంఠ గా కొనసాగగా ఎట్టికేలకు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ సోమవారం రాత్రి జుక్కల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతరావు పేరును ప్రకటిస్తూ తెరదించారు. కాంగ్రెస్ పార్టీ తరపున జుక్కల్ నుంచి పోటీ చేసేందుకు తోట లక్ష్మీ కాంతారావు ఇంచుమించు సంవత్సర కాలంగా జుక్కల్ నియోజకవర్గం లో పర్యటిస్తూ కొన్ని అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయం అందించడం అందరిలో తోటా లక్ష్మం కాంత్రావు కొద్ది కాలంలోనే గుర్తింపు పొందడం విశేషం తనకున్న పట్టుదలతో టికెట్ కోసం పట్టు విడని విక్రమార్కునిగా నిలవడం జరిగింది. జుక్కల్ నియోజకవర్గం లో సౌదాగర్ గంగారం అంటేనే కాంగ్రెస్ పార్టీ అంటారు. జుక్కల్ అసెంబ్లీ 1978 ఎస్సీ రిజర్వుడు కాన్స్టెన్సీగా ఏర్పడిన నాటినుండి నేటి వరకు సౌదాగర్ గంగారం కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ ఇప్పటివరకు జరిగిన పది సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తూనే వస్తున్నారు. తొమ్మిది సార్లు టికెట్ సాధించుకోగా వాటిలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు ఐదు సార్లు ఓడిపోయారు. ఒకసారి టిక్కెట్టు ఇవ్వనందుకు కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేయడంతో అప్పట్లో ఇక్కడ పోటీ చేసిన టీడీపీ అభ్యర్థి అరుణతార ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డి రాజేశ్వర్ ఓడిపోయారు. ఈసారి జరిగే ఎన్నికల్లో సౌధగర్ గంగారం టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేసినప్పటికీ ఐకమండ్ తోటా లక్ష్మి కాంత్ పేరు ప్రకటించడం జరిగింది. ఈసారి కూడా సౌధాగర్ గంగారం కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉంటారా లేదా రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తారా అన్నది వేచి చూడాలి.



## టిఆర్ఎస్ పార్టీలో చేరిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

కామరెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (వాయిస్ టుడే) జనగామ గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తిమ్మయ్య గారీ సుభాష్ రెడ్డి కి ప్రేమ పూర్వకంగా కలిసి వారి ఇబ్బందులు చెప్పుకొని బీ ఆర్ఎస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్లో ఎటువంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేము ఇక నుంచి మీ అడుగుజాడల్లో నడుస్తామన్నారు. సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మీకు ఎటువంటి సహాయం కావాలన్నా నేను చూసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. కేసీఆర్ భారీ మెజార్టీ కి అందరం కలిసి మద్దతు పలుకుతామన్నారు. .

**బిఆర్ఎఫ్లో చేరిన కురుమ సంఘం సభ్యులు :** మన జనగామ గ్రామంలోని కుర్మా సంఘం సభ్యులు తిమ్మయ్య గారీ సుభాష్ రెడ్డికి ప్రేమ పూర్వకంగా కలిసి వారి ఇబ్బందులు చెప్పుకొని బీ ఆర్ఎస్ కండువాలు కప్పుకోన్నారు. గతంలో కాంగ్రెస్లో తమకు ఎటువంటి న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మీకు ఎటువంటి సహాయం కావాలన్నా నేను చూసుకుంటానని అన్నారు. కేసీఆర్ భారీ మెజార్టీ కి అందరం కలిసి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీ వాళ్ళున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, వెంకటరామ్ రెడ్డి, జీవన్ రెడ్డి , మండల ప్రచార కార్యదర్శి ఆకుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌ల ఓటమే లక్ష్యంగా పని చేయండి

### సీపీఐ శ్రేణులకు చాడ వెంకట రెడ్డి పిలుపు



కరీంనగర్ నవంబర్ 07(వాయిస్ టుడే)కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా సీపీఐ శ్రేణులు ఎన్నికల్లో పని చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ లోని స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా (కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల) సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుల, ప్రజా సంఘాల సంయుక్త సమావేశం జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ..రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని, ఆ రెండు పార్టీలను ఓడించేందుకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ..దేశం వ్యాప్తంగా ఇండియా కూటమిలో సీపీఐ భాగస్వామ్యం అయినందున రాష్ట్రంలో కూడా కాంగ్రెస్, సీపీఐ పార్టీలు ఒక అవగాహనకు వచ్చి సీట్ల సర్దుబాటు, కలిసి పని చేసే అంశాలు రాష్ట్ర పార్టీ చర్చించి కాంగ్రెస్ తో కలిసి పని చేయాలని ఇక నిర్ణయానికి వచ్చినందున అన్ని జిల్లాల్లో కౌన్సిల్ సమావేశాలు జరుపుకొని ఒక అవగాహనకు వచ్చి ఆయా జిల్లాల్లో ఉన్న కాంగ్రెస్, సీపీఐ నాయకత్వం మాట్లాడుకుని కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల సీపీఐ కార్యదర్శులు మర్రి వెంకట స్వామి, గుంటి వేణు, తాంద్ర సదానందం, వెన్న సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి, గోషిక మోహన్, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలు కార్మికుడు బిఎల్ఎఫ్ అభ్యర్థి నామినేషన్‌కు తరలి రావాలి: బిఎల్ఎఫ్ నాయకులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (వాయిస్ టుడే) బిఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగాధ సిద్ధిరాములు బుధవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా బీడీ కార్మికులు, పేదలు అధిక సంఖ్యలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి తరలిరావాలని బిఎల్ఎఫ్ నాయకులు కోరారు. పేదల కోసం పోరాడేందుకు, పేదల పక్షాన మాట్లాడేందుకు, కార్మికులకు అండగా ఉండేందుకు కామారెడ్డి నియోజకవర్గం నుండి బిఎల్ఎఫ్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సిరిగాధ సిద్ధిరాములకు సంఘీభావం తెలిపేందుకు, బుధవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా బీడీ కార్మికులు, పేదలు అధిక సంఖ్యలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న విక్లి మార్కెట్,మున్నూర్ కపు కళ్యాణ మండపంకు తరలివచ్చి ఆయనకు మద్దతు తెలిపాలని బిఎల్ఎఫ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి యం,సి పి ఐ యు,జాతీయ కార్యదర్శి మద్ది కాయ ల అశోక్, ఓంకార్, బిఎల్ఎఫ్,చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్, బి ఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దండి వెంకట్,తదితరులు వస్తున్నారనీ కామారెడ్డి నియోజకవర్గం లో ప్రజలు, కార్మికులు, రైతులు, ఆదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలి

### ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై సుధాకర్

ఇల్లంతకుంట, నవంబర్, 07,(వాయిస్ టుడే) ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లంతకుంట ఎస్సై డి సుధాకర్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో మంగళవారం రోజున సాయంత్రం ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మీ కోసం కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్సై డి.సుధాకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఎన్నికలను ప్రకటించిన%శీ%దున రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని, ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ఎన్నికల్లో పాల్గొనవచ్చని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా ఎన్నికల్లో వివిధ పార్టీల నాయకులు ప్రచారానికి వచ్చినప్పుడు గానీ, ప్రజలు ఓటు హక్కు ఉపయోగించేటప్పుడు గానీ ఎవరైనా ఆటంక పరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఇల్లంతకుంట ఎస్సై సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట హెడ్ కానిస్టేబుల్ లు సత్యనారాయణ, భూమయ్య, కానిస్టేబుళ్లు లక్ష్మినారాయణ, శ్రీకాంత్ జీవన్ లు పాల్గొన్నారు.

## పనిచేసే నాయకుడికి పట్టం కట్టండి

### బారాస రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 07బోయినిపల్లి: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామంలో మంగళవారం రోజున బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని నవంబర్ 30వ తేదీన కారు గుర్తుకు ఓటు వేసి చొప్పదండి ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్ ను గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు గడపగడపకు వెల్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు. చెన్నాడి అమిత్ రావు, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్. ముదిగంటి సురేందర్ రెడ్డి, కో ఆప్షన్ అజ్జు ,సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, ఎఎంసి చైర్మన్ లెక్కల సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ చిక్కాల సుధాకర్ రావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కొనుకటి లచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సంధి సంపత్, మధు, రాజు, శ్రీనివాసరెడ్డి, భీమనాథుని రమేష్,నల్లగొండ అనిల్ కుమార్ గౌడ్, సంభలక్ష్మి రాజం,దాసరి సుధాకర్, అమ్మిగల్ల బాబు కన్నం సాగర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొననారు.



## తెలంగాణకు ద్రోహం చేసే కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేసి వృధా చేసుకోవద్దు: చల్లా ధర్మారెడ్డి

పరకాల(వాయిస్ టుడే) కాంగ్రెస్, బీజేపీలకు విలువైన ఓటు వేసి వృధా చేయొద్దని, ఆ రెండు పార్టీలు ఒకటేనని వారికి అధికారం కట్టబెడితే మరోసారి తెలంగాణను ఆంధ్రలో విలీనం చేసి ఇక్కడి సంపదను కొల్లగొడుతారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం %+ఔవీజ% 16,17 డివిజన్ల పరిధిలోని జాన్పాక,ఆదర్శ నగర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మంగళ హారతులు,పూలతో స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళ మధ్య పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఓటు అమూల్యమైనదని ఒక్క ఓటు తప్పు జరిగితే తెలంగాణ మళ్ళీ అంధకారం అవుతుందన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు కావాలా లేదా ఎన్నికలప్పుడే కనిపించి ఆ తర్వాత కనిపించకుండా పోయే నాయకుడు కావాలో ఆలోచించుకోవాలన్నారు.సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుంకరిశివ , మసూద్ , చింతం సదానందం బి.ఆర్.ఎస్. నాయకులు,కార్యకర్తలు,మార్కెట్ కమిటీ సభ్యులు,గ్రామస్థులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# బీసీ సునామీ పార్టీ అభ్యర్థిగా చీకటి భూపాల్ గౌడ్ ను గెలిపించాలి

### బీసీ సునామి పార్టీ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు పంజాల యాకందర్ గౌడ్...

తొర్రూర్, 7 నవంబర్, వాయిస్ టుడే: పాలకుర్తి బీసీ సునామీ పార్టీ అభ్యర్థిగా చీకటి భూపాల్ గౌడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అఖిలభారత వెనుకబడిన ప్రజల సునామి పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పంజాల యాకేందర్ గౌడ్ అన్నారు మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల ఐక్యతతో రాజ్యాధికారం చేపట్టే దిశగా బీసీల కోసం భూపాల గౌడ్ పార్టీని స్థాపించి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డారని గురువారం రోజు పార్టీ అధ్యక్షులు పాలకుర్తిలో నామినేషన్ వేయడానికి వస్తున్నారని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం లో గౌడ, గొల్ల కురుమలు, పద్మశాలీలు అత్యధికంగా ఉన్నారని బీసీలు బీసీ నాయకులు కోసం మన రాజ్యాధికారం కోసం భూపాల్ గౌడ్ కు మద్దతు ఇవ్వాలని కోరారు .. రాష్ట్రంలో దేశంలో బీసీలు అత్యధికంగా ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకబడి అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా మారారని అన్నారు.ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమనీ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తెలిపారు. ప్రధాన పార్టీలు బీసీలను ఓటర్లుగానే చూస్తున్నాయనే తప్ప వారికి జనాభా దామాషా ప్రకారం ఎంపీ ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం లేదన్నారు. జనాభాలో బీసీల వాటా అత్యధికమని, ఆ ప్రజల సహకారంతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు వారి ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు.వెనుకబడిన




తరగతులకు అధికారం , ఆత్మగౌరవం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం అత్యంత వెనుకబడిన తరగతుల ప్రజల సునామీ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు . అగ్రవర్ణాల ఆధిపత్యం లో ఉన్న పార్టీలు బీసీలను అణగదొక్కుతున్నాయని దుయ్యబట్టారు.. బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. రాజకీయాల్లో, సమాజంలో మార్పు కోసం ఓబీసీలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క శ్రీనివాస్, బొమ్మెర ఎల్లా గౌడ్, చిర్ర ఎల్లయ్య, పంజాల సాయి, కోలా యాకయ్య, పంజాల లక్ష్మీనారాయణ, మహేందర్, నంద నాయక్ తదితరులు పాల్గొన్నారు.